నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

TS-11-0036701

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 16 శనివారం, జనవరి 17, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కడతాం

# ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం

**ఆదిలాబాద్ జిల్లా :** తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారి నిర్మల్‌కే వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే ముఖ్యమంత్రి అయినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో మ్మొదటి బహిరంగసభ పెట్టామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అని జల్, జంగల్, జమీన్ అంటూ కుమరంభీం కొట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదని తెలిపారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు ఇచ్చి, పారిశ్రామికంగా ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారుమాజీ సీఎం కేసీఆర్ అనుకుంటే పదేళ్ల పాలనలో ఆదిలాబాద్ అభివృద్ధి చెందేదని రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ లేదని వెంటనే వర్సిటీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాసర ఐఐఐటీలోనే యూనివర్సిటీని ప్రారంభిస్తామన్న సీఎం నిర్మల్‌లో అడ్వాన్స్?డ్? టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కడతాం : తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే, ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు ఎయిర్‌పోర్టు తీసుకొస్తామని, ఎర్రబస్సురాని




చోటుకు ఎయిర్‌బస్‌ను తీసుకొస్తామని అన్నారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దామని చెప్పారు. ఎయిర్‌పోర్టు కోసం 10 వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యమన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి మోదీని కలుస్తున్నామని, రాష్ట్ర బీజేపీ నేతలు కూడా రాష్ట్రానికి ప్రాజె క్టులు, నిధులు తేవాలని కోరారు.అభివృద్ధి, నిధుల కోసం ఎవరినైనా కలవడానికి తాను సంకోచించనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రధానికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని, అడగాల్సిన ప్రాజెక్టులు అడిగామన్నారు. పదేళ్లపాటు కేంద్రప్రభుత్వాన్ని గత ప్రభుత్వం ఏమి అడగలేదని, అలా చేస్తే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. గత పాలకులు చేసిన అప్పులు ఉరితాడై ప్రభుత్వం ఊపిరి పోతుందని విమర్శించారు. ప్రధాని మోదీని పదే పదే కలుస్తున్నానని కొంతమంది విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కలిస్తే తప్పేంటి : రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇచ్చేది కేంద్రం, ప్రధాని కాదా అని ప్రశ్నంచారు. ప్రధానిని కలవ కపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి అని మండిపడ్డారు. నాగోబా జాతరకు రూ.22 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని, సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్ల కేటాయించి పునర్నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని, పెట్టుబడుల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు సీఎం తెలిపా రు. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇస్తే సలహాలు ఇవ్వాలి లేకుంటే ఫామ్‌హౌస్‌లో కూర్చోవాలని పరోక్షంగా విమర్శించారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని మండిపడ్డారు.

## స్టార్టప్ ఇండియా విప్లవంగా

# మారింది

**- కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన భారతీయ యువతకు లేదు**

**న్యూ ఢిల్లీ :** రాబోయే పదేళ్లలో స్టార్టప్స్, టెక్ విభాగాల్లో ప్రపంచ అగ్రగామిగా భారత్‌ను నిలపడమే లక్ష్యమని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్యం దిశగా భారతీయ స్టార్టప్‌లు వైవిధ్యంతో, సాహసోపేతంగా పురోగమిస్తాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై భవిష్యత్ వ్యూహాన్ని కలిగిన దేశాలకే ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' సందర్భంగా శుక్రవారం దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు.



2014లో దేశంలో 4 యూనికార్న్‌లే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరిందన్నారు. పదేళ్ల క్రితం 500 స్టార్టప్‌లే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలు దాటిందన్నారు. ఒక్క 2025 సంవత్సరంలోనే 44వేల స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌లోనే ఉందన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' వేడుకకు హాజరైన స్టార్టప్‌ల వ్యవస్థాపకులను చూస్తుంటే, తనకు నవ్య భారత్, వికసిత భారత్ కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించారు.కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన యువతకు లేదు!"స్టార్టప్ ఇండియా మిషన్ వేగాన్ని పుంజుకుంటోంది. అదొక విప్లవంగా మారింది. ఇక కంఫర్ట్ జోన్‌లో జీవించే ఉద్దేశం భారతీయ యువతకు లేనే లేదు. నూతన లక్ష్యాలతో సరికొత్త ఎత్తులకు ఎదగాలని వారు కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

## - సుప్రీం కోర్టులో విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, జనవరి 16:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచు తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటి



వరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు.గత ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.

## ఒక్క వాయిదా పడినా

## వచ్చేస్తున్నారు

**- ఆర్టికల్ 32 దుర్వినియోగమవుతోంది**



**న్యూ ఢిల్లీ :** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద పిటిషన్లు దాఖలు చేసే హక్కును దుర్విని యోగం చేస్తున్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. బాంబే హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉం డగానే, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనపై ఆర్టి కల్ 32 కింద నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టులో విచారణ కొనసాగుతున్న సమయంలోనూ ఆర్టికల్ 32 కింద పిటిషన్లు దాఖలు చేయడం సరికాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ తో కూడిన ధర్మా సనం స్పష్టం చేసింది.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా

# స్వర్ణ చంద్రగిరి మండలం

**తిరుపతి, జనవరి 15:** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నారావారిపల్లెలో ప్రకటించారు. స్వర్ణనారావారిపల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వర్ణకుప్పం, నారావారిపల్లె తరహాలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణ చంద్రగిరి మండలాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇందుకు వీలుగా ప్రణాళికలను అమలు చేయాలని



ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.చంద్రగిరి మండలంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఈ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. గత ఏడాది సంక్రాంతికి కందులవారిపల్లి, చిన్న రామాపురం, ఎ రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమానికి ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి.ఏడాది కాలంలోనే అన్ని ఇళ్లకూ నూటికి నూరు శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం ద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించింది. తద్వారా ప్రతి ఇంటికీ ఉచితంగానే విద్యుత్ వెలుగులు వచ్చాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ తదితర ప్రణాళికల ద్వారా వారి తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది.మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా ప్రత్యేక స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా అమలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చేయటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పించారు.ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. ఏడాది లోపు నిర్దేశించుకున్న ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

**ఖమ్మం, జనవరి16 :** రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025-2026 సీజన్‌లో మీఫా ద్వారా కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు



లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో మీఫా కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల.కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 మీఫా నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన.మధ్యవర్తులకు పంటను అమ్మొద్దు..వీటి మొత్తం విలువ రూ. 0.24 కోట్లు ఉంటుందని అంచనా వేశామని పేర్కొన్నారు మంత్రి. నారాయణపేట జిల్లాలో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయా పంటల రాకల ఆధారంగా ఇతర జిల్లాల్లోనూ దశలవారీగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాతలు మధ్యవర్తులకు పంటను అమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. టీజీ మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మాత్రమే పంటను తీసుకురావాలని సూచించారు. కొనుగోలు మొత్తాన్ని డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు భరోసానిచ్చారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, జనవరి16 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి మెట్రో రెండో దశ నిర్మాణం గురించి చర్చించానని వివరించారు కిషన్‌రెడ్డి.లావాదేవీలు పూర్తి చేయాలి.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని.. అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందనీ కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.అధికారుల పేర్లను పంపించాలి..ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదే విధంగా.. వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను

# హింసిస్తున్నారు



**బెంగాల్ :** బీజేపీ పాలిత రాష్ట్రాలపై పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు వలస వెళ్లిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన కార్మికులు తీవ్ర వేధింపులకు గురవుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఉత్తర బంగాల్?లో మమత ఈ మేరకు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉత్తర బెంగాల్ పర్యటనకు వెళ్లే ముందు ఆమె కోల్‌కతాలో మీడియాతో మాట్లాడారు.మరోవైపు, బంగాల్‌లో అల్లర్లు ప్రేరేపించడానికి బీజేపీ ప్రణాళికలు వేస్తోందని మమత ఆరోపించారు. ఎందుకంటే రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి ఖాయమని వారికి ఇప్పటికే అర్థమైపోయిందన్నారు. అదేవిధంగా బంగాల్?లో కొనసాగుతున్న ఎస్?ఐఆర్? ప్రక్రియపై కూడా మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఎస్?ఐఆర్? వల్ల రాష్ట్రంలో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఈసీ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, అప్పుడే ప్రజలు వారిని గౌరవిస్తారని మమత పేర్కొన్నారు.

# రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు !

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘూ చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ




బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

# చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

**• అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్ • ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా**

**న్యూఢిల్లీ,జనవరి16:** చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ. 44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించి నట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ. 10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున్గ÷న్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.



# నీరవ్ మోడీ కేసులో ఈడి దర్యాప్తు



**ఛోక్సీ తనయుడు రోహన్‌కు కూడా సంబధం**

**ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఇడి వివరాలు**

**న్యూఢిల్లీ,జనవరి16:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.వేల కోట్లు ఎగవేసి పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ కేసుపై ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు తాజాగా కీలక విషయం వెల్లడించారు. ఈ మనీలాండరింగ్ కేసులో మెహుల్ ఛోక్సీ కుమారుడు రోహన్ చోక్సీకి కూడా సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు దిల్లీలోని అప్పిలేట్ ట్రైబ్యునల్‌కు వివరాలు వెల్లడించారు. మెహుల్ చోక్సీ డైరెక్టర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో రోహన్ చోక్సీకి 99.99 శాతం వాటా ఉందని.. ఈ కంపెనీ నిధులను వారు విదేశాలకు మళ్లించడానికి ఉపయోగించుకు న్నారని దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణిలో రోహన్ చోక్సీ చురుకుగా పాల్గొన్నట్లు తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. దీంతో అతడి ఆస్తులను అటాచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోహన్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను కూడా విచారించ డానికి ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ. 13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా-బార్బుడాకు వెళ్లగా.. నీరవ్ మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ప్రస్తుతం నీరవ్ లండన్ లోని జైల్లో ఉన్నాడు. వారిని భారత్‌కు తీసుకురావడానికి విదేశాంగ అధికారులు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

# మృదుశక్తి మహిమను కోల్పోతున్నామా..?

ప్రపంచవ్యాప్తంగా మతాల మంచిచెడుల గురించి మాట్లాడటం ఇప్పుడు తగ్గిపోతోంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! మత భావాలను రెచ్చగొట్టి, వాటికి అనుగుణంగా జనసమీకరణలు చేసే రాజకీయాలు చాలా దేశాల్లో పెరుగుతున్నాయి. అవి ఎంతగా పెరుగుతుంటే అంతగా మతాల మంచిచెడులపై సద్విమర్శలూ, సద్వివేచనలూ తగ్గిపోతున్నాయి. మత ఆధారిత రాజకీయాల్లో ఏదో విధంగా ఎదుటి మతాలను దుమ్మెత్తిపోయటం, చిన్నబుచ్చటం, వాటిపై విద్వేషభావాలను పెంచటం, కొందరు చేసిన తప్పులకు ఆ మతాలను అనుసరించే వారందరూ బాధ్యులే అన్నట్లుగా వ్యవహరించటం సాధారణంగా కనపడుతుంది. అందుకే మతాల గొప్పలు, వారసత్వాల ఆసరాతో రాజకీయంగా బలాన్ని పెంచుకునేందుకు పావులను కదపటం వల్ల అన్నిచోట్లా బలి అవుతున్నదీ మూల్యాన్ని చెల్లిస్తున్నదీ సమిధలవుతున్నదీ సాధారణ పౌరులే.బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కనపడే చిత్రం అదే. ప్రతిరోజూ హిందువులపై దాడులు, హత్యల వార్తలు వస్తూనే ఉన్నాయి. రాజ్యాన్ని ఇస్లామీకరిస్తామనీ, చట్టాలన్నిటినీ షరియా, హాదిత్‌లకు అనుగుణంగా మార్చేస్తామనీ చెప్పే జమాత్--ఇ--ఇస్లామీ లాంటి సంస్థలు బంగ్లాదేశ్‌లో అధికారం కోసం తహతహలాడుతున్నాయి. ప్రతి రాజకీయ సంక్షోభాన్ని.. కొన్నిమెట్లు పైకెక్కేలా ఉపయోగించుకోవటంలో మతతత్వ సంస్థలు ఎప్పుడూ ముందుంటూనే ఉన్నాయి. జనాగ్రహ వెల్లువలో షేక్‌హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత మతతత్వ సంస్థల, పార్టీల రాజకీయ చురుకుదనం బాగా పెరిగింది. అచ్ఛమైన, స్వచ్ఛమైన ఇస్లామిక్ పాలన తీసుకొస్తామనే నినాదాలు తప్ప జనజీవితాలను గణనీయంగా మార్చే ఆర్థిక విధానాలు మతతత్వ సంస్థలకు సహజంగానే ఉండవు. వాటికి కావాల్సిందల్లా ఒక మతం ప్రజలను నిత్యం శత్రువులా పరిగణించే రాజకీయాలు మాత్రమే. అక్కడి హిందువులందరినీ భారత అనుకూలురుగా, ఏజెంట్లుగా, ఇస్లాం వ్యతిరేకులుగా ఆరోపణలూ చేస్తూ దాడులకు పాల్పడుతూ మతప్రాతిపదికన ప్రజల్లో బలాన్ని పెంచుకోవటం వాటికి అవసరం. అందుకోసం చేసే మూకదాడులూ, దేవాలయాల విధ్వంసాలూ వారి దృష్టిలో నేరచర్యలు కావు. మతంతో సంబంధంలేని పౌరహక్కులకు వాటి దృష్టిలో ఎటువంటి విలువా లేదు. మతాతీతంగా అందరికీ వర్తించే పౌరహక్కుల భావనకు ఆ సంస్థలు వ్యతిరేకం. వచ్చేనెలలో ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి మతతత్వ విద్వేషాలు మరింతగా రెచ్చగొడుతున్నారు. బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), నిన్నమొన్నటి వరకూ అధికారాన్ని చలాయించిన అవామీలీగ్ పార్టీ సమయానుకూలంగా మతతత్వ పార్టీలు, సంస్థల అండదండలను అందిపుచ్చుకున్నవే. ఈ రెండు ప్రధానపార్టీలు మతతత్వంతో











అంటకాగకపోతే పరిస్థితి కాస్త భిన్నంగా ఉండేది. కానీ ఇప్పుడు దాన్ని వదులుకునే రీతిలో ఆ పార్టీల్లేవు. ప్రభుత్వానికీ, పాలనకూ ఇస్లాం విధానాలనే ఆలంబన చేసుకుంటామనీ రెండుపార్టీలూ ఎప్పుడో స్పష్టం చేశాయి.బంగ్లాదేశ్ ఏర్పడిన తొలినాళ్లలో రూపొందిన రాజ్యాంగంలో లౌకికవాదాన్ని పాలనకు మూలస్తంభంగా పేర్కొన్నారు. మతం ఆధారంగా నడిచే పార్టీలనూ నిషేధించారు. సోషలిజాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగానూ పరిగణించారు. లౌకిక, సామ్యవాద పదాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించాలని డిమాండు చేసే వారికి ఈ సంగతి తెలియకపోవచ్చు. తెలిసినా అప్రియసత్యాలను ప్రస్తావించటం ఇష్టమూ ఉండకపోవచ్చు. మనకంటే ముందుగానే (1972లో) వాటిని బంగ్లాదేశ్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అధికారాన్ని పదిలం చేసుకోటానికి రాజకీయ కారణాలతో లౌకికవాదం నుంచి వైదొలగటమే బంగ్లాదేశ్‌లో ఇప్పుడు నెలకొన్న విద్వేష వాతావరణానికి ఒక ప్రధానకారణం. భారత్‌కు అనుకూలంగా వ్యవహరించినంత మాత్రాన అవామీలీగ్ లౌకికపార్టీ అయిపోదు. అవసరాన్ని బట్టి జమాత్--ఇ--ఇస్లామీతో జట్టుకట్టిన చరిత్ర ఆ పార్టీకి ఉంది. లౌకికవాదాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగా 1977లో మిలటరీ పాలకులు తొలగించారు. అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం, భక్తి ఉందనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. ఇక 1988లో ఇస్లాంని రాజ్యమతంగా అధికారికంగా ప్రకటించారు. షేక్ హసీనా 1996లో తొలిసారి అధికారంలోకి వచ్చినా వాటిని తీసివేయటానికి ప్రయత్నించలేదు. 2011లో భారీ మెజారిటీతో ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన తర్వాత లౌకికవాద పదాన్ని మళ్లీ రాజ్యాంగంలో చేర్చినా రాజ్యమతంగా ఇస్లాం అనేదాన్నీ, పీఠికలో ప్రవేశపెట్టిన అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం--భక్తి లాంటి వ్యక్తీకరణలను అలాగే ఉంచేశారు. 2014 మార్చి 23న షేక్‌హసీనా చేసిన కీలక ప్రకటనతో బంగ్లాదేశ్ లౌకికవాదం వైపు మొగ్గే అవకాశం దాదాపుగా ముగిసిపోయింది.

## నిరుపేదలకు సి. ఎం సహాయనిధితో బరోసా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



చర్చ, జగిత్యాల: నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి పథకం ఎంతో భరోసా కల్పిస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారంజగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణి చేశారు. అనంతరంజగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను సంప్రదించడంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్.ఓ.సినీ అశ్వినీ కి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
నిరుపెద కుటుంబాల్లో అధిక వ్యయం తో శస్త్ర చికిత్సల సమయంలో ముఖ్య మంత్రి సహాయ నిధి పథకం ఎంతో ప్రయో జనం కల్పిస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన



చర్చ, జగిత్యాల:రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించి ఓటర్లకు అవసరమైన సదుపాయాలుఅందుబాటులో ఉండేలాచర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదల నివారణ అవగాహనా పై ముగ్గుల పోటీలు




చర్చ:వైరా :రాష్ట్ర ప్రభుత్వం రహదారి భద్రత అవగాహనా ప్రచారం లో భాగముగా వైరా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిన్న రాత్రి తాటిపూడి గ్రామములో మహిళలకి ముగ్గుల పోటీలు నిర్వహించారు... ఇందులో రహదారి భద్రత అంశాలపై మహిళలు పలు ముగ్గులు వేసి ఉత్సహముగా పాల్గొన్నారు.. ఈ సందర్బంగా వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ రోడ్డు జూ రోడ్డు ప్రమాదాల వలన నిత్యం అనేకమంది చనిపోవడం గాయాల పాలు కావడం జరుగుతుందని కుటుంబంలోని మహిళలు తమ కుటుంబ సభ్యులకు ప్రమాదాలపై అవగాహన కలిగించడం కోసం మద్యం తాగి వాహనాలు నడపకుండా అదేవిధంగా హెల్మెట్ వినియోగం సీట్ బెల్టు తదితర అంశాలపై మహిళల ద్వారా అవగాహన కలిగించేందుకు ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా మహిళలు మహిళలు పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేశారు ఈ కార్యక్రమంలో తాటిపూడి సర్పంచ్ జువ్వజీ అశ్విని నాగరాజు ఉప సర్పంచ్ ఎస్మాయిల్ తాతా నిర్మల బండి కోటయ్య జువ్వజి వెంకటేశ్వర రావు,సైదులు, వినోద్ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా విజేతలైన వారికి మరియు పాల్గొన్న మహిళలకు పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు బహుమతులు అందజేశారు

## విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సు



చర్చ బెల్లంపల్లి :బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిక్షణ శిబిరంలో శుక్రవారం ఆరవ రోజు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై, తిలక్ వాకార అసోసియేషన్ చేపడుతున్న సేవలపై ఆ సంఘం సభ్యులు విద్యార్థులకు వివరించారు. అనంతరం న్యాయవాది గోలి శ్రీనివాస్ గోమాత విశేషాలు, పర్వదినాల ప్రాధాన్యతతో పాటు ప్రజలకు అందిస్తున్న ఉచిత న్యాయ సలహాల గురించి అవగాహన కల్పించారు.జనగణమన గీతాలాపనతో శిబిరంలోని ఆరవ రోజు కార్యక్రమాలు ముగిశాయి, ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం

చర్చ,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ×ణూజ క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి మరియు కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి మరియు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల




విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే.
సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించారు.గమనిక:తమ పిల్లలను చేర్పించడానికి పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలలు, కళాశాలల
ప్రిన్సిపాళ్లను సంప్రదించగలరు.

# ఆశ్రయ హ్యాండ్ ఆఫ్ హొప్ సహకారంతో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మండలంలోని మారుమూల గ్రామమైన ఉలవనూరు గ్రామంలోని ఉల్వనూరు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆశ్రయ హ్యాండ్ ఆఫ్ హొప్,ఆధ్వర్యంలో జాయ్ ఫ్రెండ్స్ సహకారంతో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈయొక్క శిబిరంలో అనేక రకాల అనారోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఆశ్రయం క్యాంపు నిర్వాహకులు జైరాజు మాట్లాడుతూ...మానవ సేవే మాధవ సేవ అనే నినాదం తో తమ ట్రస్ట్ దెయమని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతమైన ఉల్వనూర్ లో శిబిరం ఏర్పాటు చేసి పేద ప్రజలకు తమ ట్రస్ట్ ద్వారా వైద్య సహాయం అందించడం తమ కు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు.అవసరం అయిన రోగులకు




వెంటనే ఎక్స్ రే, ఈసీజీ పరీక్షలు నిర్వహించి వెంటనే పరీక్ష రిపోర్టు ఇవ్వటం జరుగుతుంది.ముఖ్యంగా కళ్ళు, హృదయం, కాలేయం ఇతరత్రా సమస్యలకు ఆపరేషన్ లు కూడా ఉచితంగా చేయిస్తున్నట్లు నిర్వహకులు, వైద్యులు తెలిపారు.ఆశ్రయ హ్యాండ్ ఆఫ్ హొప్ ద్వారా గత 20 ఏళ్లుగా అనేక రాష్ట్రాల్లో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాలలోని ప్రతి పేదవారికి వైద్యం అందాలనే ధ్యేయం తో మొబైల్ వైద్య సేవలు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యాక్రమం లో పాల్గొన్నవారు జయరాజు – కో ఆర్డినేటర్ ణతీ. వెంకటేశ్వర్లు – వీణ, జనరల్ మెడిసిన్ ణతీ.చేతన్య – డెంటల్ డాక్టర్ ణతీ. హీమబిందు – జనరల్ ఫిజిషియన్, శ్రీధర్ – ఒప్టోమెట్రిస్ట్ ల్యాబ్, ఇ రే, ఫార్మసీ అండ్ పర మెడికల్ స్టాఫ్‌జాయ్ ఫ్రెండ్స్ టీమ్: లారెన్స్, నవోష్,జేమ్స్,సుధీర్ ,రవి,రాజు,డేవిడ్,నవీన్‌లోకల్ ఆర్గనైజషన్. మోసెస్,యేసు బాబు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని బొంద పెట్టుడు ఖాయం..

- కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీని
- బలోపేతం చేద్దాం..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుదాం..
- కరీంనగర్ కు కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందాం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు
- రాజేందర్ రావ్ సమక్షంలో రేకుర్తి నుంచి 200 మంది నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరిక



చర్చ :-బ్యూరో కరీంనగర్ :
కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ని ప్రజలంతా బొంద పెట్టుడు పెట్టుడు ఖాయమని తేలిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపునిచ్చారు..
శుక్రవారం కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతో పాటు కరీంనగర్ కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక సంస్థపై జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి కి గట్టి బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజేందర్రావుకి అసెంబ్లీ ఇన్చార్జి నియమించడం ద్వారా నూతన ఉత్సాహం నెలకొందన్నారు.. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వంద సంవత్సరాల బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ



చర్చ, సత్తుపల్లి:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభ ఈ రోజు భారీ ప్రదర్శన బహిరంగ సబ జరుగుతున్నాయని ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్డి డి రాజా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు కమ్యూనిస్టు అతిరథ మహారథులు 45 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు ఈ బహిరంగ సభకు హాజరవుతున్నారని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.సత్తుపల్లిలో వ్యవసాయ కూలీలు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాలు క్రితం ఏర్పడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈ దేశంలో రైతుల కోసం కార్మిక వర్గ పరిరక్షణ కోసం పేద వర్గాల కోసం వ్యవసాయ కూలీల కోసం మూడు పోడుసాగుదారుల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఎందరో అమరవీరుల ఎన్నో చట్టాలు రూపొందించి అమలు చేసిన చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మించి అనే వాడికేభూమి కావాలి అని నిలదించి తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేస్తే ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగా ఉపాధి కూలీలకు వచ్చే కూలిని 40 శాతం రాష్ట్రాలు చేయాలని చట్టం చేసిందని అతి చట్టం వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారని కూలీలు పొట్ట కొట్టేందుకు శ్రీ మోడీ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఈరోజు జరిగే బహిరంగ సభలో 45 దేశాల కమ్యూనిస్టు నాయకులు పాల్గొంటున్నారు. వివిధ ప్రజల కోసం చర్చించే ఈ బహిరంగ సభను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని చేయాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో ఉపాధి హామీ మేటు కూలీలు పుల్లమ్మ, పద్మ, రమణ, జ్యోతి వెంకటమ్మ, రాములమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు

- తుది దశలో మేడారంలో గద్దెల పునర్నిర్మాణ పనులు
- భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
- అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
- మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- రూ. కోటి నిధులతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన







**చర్చ:-బ్యూరో కరీంనగర్ :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేసారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. 60 ఏండ్ల వయసు వారు కూడా మహిళా సంఘాలలో చేరవచ్చని వివరించారు. అర్హులైన మహిలందరూ మహిళా సంఘాల్లో చేరాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ యూనిట్లు, స్వయం ఉపాధి యూనిట్ లు, స్కూల్ యూని ఫారం కుటించే బాధ్యత కూడా అప్పగించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్ లు సిరిసిల్లకే కేటాయించామని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు మిగతా చీరలు త్వరగా ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో పంపిణి చేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటే రుణ సహాయం కూడా అందిస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటి ఈశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒకే సంస్కృతి ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి అందరం కలిసి సిఎంను కలుస్తామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రెండు లక్షల రుణ మాఫీ ఇలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసున్నదని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలగా స్పందించారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్థంబాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతు న్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. - 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.- 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. - 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ షత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.

### ఆలయ విస్తరణ పనుల్లో పాలుపంచుకోవడం అదృష్టం

వీటీఏడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో బాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరికరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ లోని 51వ డివిజన్ కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కు చెందిన నేతలు బి.అర్.ఎస్ లో చేరారు





**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**శుక్రవారం రోజున నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలోబిజెపికి చెందిన నార్త్ జోన్ సెక్రటరీ బండారి ఆంజనేయులు ఆయన అనుచరులు 50 మంది పార్టీ లో చేరారు. వారికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నేతలకు టికెట్లు ఇవ్వకుండా... బిఆర్ఎస్ పార్టీలో రిజెక్ట్ చేసిన నేతను పార్టీలో చేర్చుకుని అసలైన కార్యకర్తలకు బండి సంజయ్ అన్యాయం చేశారని గంగుల కమలాకర్ అన్నారు. దీంతో వారు మనస్తాపం చెంది అసలైన కార్యకర్తలకు బీజేపీలో స్థానం లేదని భావించి ఈ రోజు బీజేపీకి రాజీనామా చేసి బి.అర్.ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. తమ హయాంలో చేపట్టిన అభివృద్ధిని కాంగ్రెస్, బీజేపీ అడ్డుకోవడం తప్ప నగర అభివృద్ధికి నయా పైసా నిధులు తేలేదని గంగుల స్పష్టం చేశారు. నగర ప్రజలు కూడా.. కరీంనగర్ ఎవరి హయంలో అభివృద్ధి చెందిందో ఆలోచించాలని కోరారు. తమ పార్టీలో అవినీతి పరులకు దొంగలకు చోటు లేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు.. బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు మేచినేని అశోక్ రావు, గందె మహేష్ , బోనాల శ్రీకాంత్ ఐలెందేర్ యాదవ్, నాంపల్లి శ్రీనివాస్, జంగిలి సాగర్, దుర్షేడ్ మాజీ ఉప సర్పంచ్, సుంకిశాల సంపత్ రావు, కొమ్ము భూమయ్య,మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ ,అనిల్, మధుకర్ పటేల్, అశోక్, పవన్, సంతోష్ పలువు బిఆర్ఎస్ పార్ట నాయకులు మాజీ ప్రజా ప్రతిందులు , తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం

- ముఖ్య అతిథులుగా హాజరైన పుష్ప ఫెమ్ కేశవ
- ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



**చర్చ,ఎన్టీపీసి:**శుక్రవారం ఎన్టీపీసీలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి పుష్ప సినిమా ఫేమ్ కేశవ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయాలను కాపాడటంతో పాటు మహిళల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబిస్తు ందన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర ఏర్పాట్లు పరిశీలన..



**చర్చ, గోదావరిఖని:**గోదావరి ఒడ్డున నిర్వహించనున్న సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం అర్జీ వన్ జియం లలిత్ కుమార్ తో కలసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.
అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు కైట్ ఎగిరేసి పండుగ సందడి లో పాల్గొన్నారు. నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుడు మృతికి సంతాపం





**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపాలిటీ కార్మికుడు పుల్లారావు 40 గుండెపోటుతో అకస్మాత్తుగా గురువారం విధి నిర్వహణలో మృతి చెందడంతో శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో ఉండి మధ్యాహ్న సమయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మునిసిపల్ కార్యాలయం ముందు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. కల్లూరు మండలం ఏఐటీయూసీ మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆయన మృతి ఏఐటియుసి కార్మిక సంఘానికి తీరని లోటు అని కొనియాడారు ప్రభుత్వం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మండల ఏఐటీయూసీ నాయకులు దామల దయాకర్ రావు మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓడల కృష్ణమూర్తి , వజీర్మియా, సుధాకర్, చింతపల్లి శ్రీను, చిన్న ,కట్ట నరసింహా రావు జెనుగు మణిరాజు ,బాబుగౌడ్ కార్మికులు పాల్గొన్నారు

# కుర్నవల్లిలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

- లోగిళ్లలో వెలిసిన రంగుల హరివిల్లు
- భోగభాగ్యాల భోగిమంటలు
- డూడు బసవన్నల దీవెనలు
- భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు
- జనసంద్రంగా మారిన బొడ్రాయి సెంటర్





**చర్చ : వైరా తల్లాడ :** చలిని తరిమికొట్టే బోగి మంటలు,ఆ మంటల్లో చిన్నారులు ఆవు పేడతో చేసిన బోగి పిడతలను వేయడం,హరిదాసుల కీర్తనలు,డూడూ బసవన్నల దీవెనలు..!ఇంటి ముందు అందమైన రంగవల్లులు,గొబ్బెమ్మలు..! వేకువజామునే జంగమదేవరల జేగంటలు, ఢమరుక నాదాలు..! అక్కడక్కడా పిట్టలదొరల బడాయి మాటలతో.. కుర్నవల్లి గ్రామం సంక్రాంతి పండుగకు సరికొత్త శోభతో విరాజిల్లింది. ముఖ్యంగా ప్రవాస భారతీయుడు సహకారంతో గ్రామంలోని యువత ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించిన రంగుల హరివిల్లు కుర్నవల్లి వాకిళ్లను ఆవహించినట్టు...ఆ ఇంద్ర ధనస్సు నింగి నుంచి నేలకు దిగి ముంగిలి లో ముగ్గైనట్టు.. కుర్నవల్లి సంక్రాంతి వేడుకలతో సంబరం చేసుకుంది.ప్రవాస భారతీయుడు శీలం నరేందర్ రెడ్డి, స్వప్న దంపతుల సహకారంతో గ్రామంలోని బొడ్రాయి సెంటర్, వేంకటాచలపతి దేవస్థాన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది.చిన్న పెద్ద,ఆడబిడ్డలు,కొత్త కోడళ్ళు అనే తేడా లేకుండా ఊరుమ్మడి ఆడపడుచులు తమ సృజనాత్మకతకు పదును పెట్టి నింగిలో చుక్కలు నేలను తాకి,మెరుపు తీగలను మలుచుకొని ముగ్గైనట్టు,ఆడపడుచుల చేతులలో ముగ్గులు ముద్దబంతి పువ్వులా మెరిసి నాయి.సుమారు 120 పైగా అద్దుకున్న అందాలు సంప్రదాయానికి ప్రతీకలుగా నిలిచి,సమైక్యతా రాగాన్ని వినిపించాయి.నిస్వార్థ భావాన్ని తడిమి లేపాయి.గ్రామీణ వాతావ రణాన్ని, శ్రామిక సౌందర్య వాతావరణాన్ని పులుముకొని,పులకరించాయినింగిన తారజువ్వలై,నేలన తారలై అందాల హరివిల్లులై ముంగిలి ముద్దాడినవి.సంధ్య వేళలో జరిగిన ఈ వర్ణ వాదనలకు సరిజోడు తేల్చడానికి సాధ్యం కాని పోటీ పడింది.ఈ ముగ్గులపోటీని యావన్మంది తిలకించి ముగ్ధులయ్యారు.కాగా ఈ పోటీలో విజేతలను ఎంపిక చేసేందుకు ముగ్గురు న్యాయవాదులు,ఇద్దరు ఉపాధ్యాయులు తన కౌశలాన్ని ప్రదర్శించాల్సి వచ్చింది.ప్రతి ముగ్గుని విశ్లేషించి,ఆఖరుకు పది ముగ్గులను ఎంపిక చేసి,వాటిలో ప్రథమ స్థానంలో ఉన్న ఐదు ముగ్గులను ప్రకటించారు.విజేతలకు న్యాయనిర్ణేతల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వాటిలో హై కోర్టు న్యాయవాది అయితగాని జనార్దన్,జిల్లా కోర్టు న్యాయవాదులు కోటేరు స్పందన రెడ్డి,మౌనిక ప్రభుత్వ కళాశాల ఉపన్యాసకురాళ్ళు కాటినేని దుర్గ,ధారా ప్రమీల ఉన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# సురక్షిత ప్రయాణమే అరైవ్ అలైవ్ ముఖ్య లక్ష్యం

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలతో సమన్వయం
- సిపి అంబర్ కిషోర్ ఝా వెల్లడి



**చర్చ,గోదావరిఖని:** రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజలు, వాహనదారుల ప్రాణాల రక్షణే ముఖ్య ఉద్దేశ్యం తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ, తదితర శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపి అంబర్ కిషోర్ ఝా , అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ,పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరు సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేస్తున్నామని సీపీ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాది 30 శాతం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మున్సిపల్, విద్య, ఆరోగ్య, రోడ్డు రవాణా, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ట్రాఫిక్ పై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయము తో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామును ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు,ఎం ఇ ఓ మల్లేష్, సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ : డా. కృపా భాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు ,భవనాల శాఖ ఎస్ ఐ రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ ఐ లు హరిశేఖర్, రామరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడప-గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**చర్చ, ఇల్లందు మున్సిపాలిటీ:** ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 2వార్డు నందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియల్ అధ్యక్షతన నిర్వహించిన గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలుపించవల్సిందిగా కోరారు.
ఈ దేశంలో కాని రాష్టంలో కాని పేద ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ-ఎమ్మెల్యే కనకయ్య గత ప్రభుత్వ పాలనకు, మన ప్రజా ప్రభుత్వ పాలనకు పురపాలక ప్రజానికం తేడా గమనించాలి. రేషన్ కార్డులు ఇచ్చాం, ఏ రాష్టంలో అమలు చేయని పథకం ఉచిత సన్న బియ్యం ఇస్తున్నాం.అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చాం, వచ్చే ఏప్రియల్ లో మిగితా వారందరికి ఇస్తాం. ఉచిత విద్యుత్ ఇచ్చాం, స్వయం సహాయక సంఘాలకు వడ్డిలేని బుణాలు ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకువెళ్ళాలి.గత కొద్ది రోజులుగా 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గడప, గడపకు తిరుగుతున్నారు వారందరికి నా అభినందనలు కోరారు. ప్రతి గడప గౌరవ ఎమ్మెల్యే కి అపూర్వ స్వాగతం పలికింది.వార్డు పరిధిలోని అభయ అంజనేయ స్వామి, కాళిమాత దేవాలయం నందు ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మెన్ యదలపల్లి అనసూర్య,ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పులిగండ్ల మాధవరావు, టౌన్ నాయకులు మడుగు



సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం, టౌన్ కార్యదర్శి ఎండీ జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యాం, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి సత్యనారయణ,పడితల నవిన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద, వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శీవ, దాసు, తదితరులు పాల్గోన్నారు

# కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



**చర్చ:- కోహెడ :** ఘనంగా 85వ జయంతి వేడుకలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు కేంద్ర మాజీ మంత్రి వర్యులు సూదిని జైపాల్ రెడ్డి 85వ, జయంతి వేడుకలు ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోని మాడుగులలో 1942, జనవరి 16న జన్మించారు.18 నెలల వయసులో పోలియో కారణంగా వైకల్యానికి గురయ్యారు. జైపాల్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎ. పట్టా పొందాడు.రాజకీయ జీవితం ఈయన కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యాడు. ముందుగా కాంసు పార్టీ సభ్యునిగా ఉన్నా, అత్యవసర పరిస్థితి నివ్యతిరేకిస్తూ 1977లో జనతా పార్టీలో చేరాడు. ఆ పార్టీలో 1985 నుండి 1988 వరకు జనరల్ సెక్రటరీగా వ్యవహరి ంచాడు. ఇతను భారత పార్లమెంటుకు మొదటిసారిగా 1984లో మహబూబ్‌నగర్ లోకసభ నియోకవర్గం నుండి ఎన్నికయ్యాడు. తరువాత భారత పార్లమెంటుకు మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్య ర్థిగా 1999, 2004లలో రెండు సార్లు ఎన్నిక య్యాడు. రాజ్యసభ సభ్యునిగా 1990, 1996 లలో రెండు సార్లు ఎన్నుకోబడ్డాడు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా 1991-1992 లో ఉన్నాడు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పనిచేశాడు. జైపాల్ రెడ్డి చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయి. ఇతను అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా 1998లో ఎన్నుకోబడ్డాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ప్రభావితం చేసి సోనియాగాంధీ ని ఒప్పించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేసేలా కృషి చేశారు.ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాగులు కానుకయ్య యాదవ్,పొన్నాల బాలయ్య ,వేల్పుల రాజమల్లు,ఎం పోచయ్య,పీ. భూమయ్య, ఎస్. రమేష, మల్లేశం,శంకర్ సతీష్ కుమార్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపిల బాంబుల మోత ధ్వంసమవుతున్న ఇండ్లు బ్లాస్టింగ్ మోతాదు తగ్గించాలని బిఆర్ఎస్ నేత డిమాండ్



**చర్చ,గోదావరిఖని:** సింగరేణి సంస్థ ఓసిపి త్రీ,ఓసిపి ఫైవ్ బ్లాస్టింగ్ వలన ఓపెన్ కాస్ట్ ప్రభావిత కాలనీలో ఇండ్లు ధ్వంసం అవుతున్నాయని బిఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవిందర్ పేర్కొన్నారు.శుక్రవారం ఓసిపి బ్లాస్టింగ్ వలన స్థానిక 12 వ డివిజన్లో కలగూర రమేష్ అనే వ్యక్తి ఇంట్లో సెల్ఫులు ధ్వంసం కాగా వారి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ ఉత్పత్తి లక్ష్యంగా మోతాదుకు మించి బ్లాస్టింగ్ చేయడం వలన ప్రభావిత కాలనీల్లో ఇండ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. పేలుళ్ల మోతాదు తగ్గించాలని అనేక సార్లు ప్రజలతో కలిసి ఓసిపి లను ముట్టడి చేసి దర్నాలు నిర్వహించిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ మోతాదు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభావిత కాలని ప్రజలతో కలసి జియం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

- ఖమ్మం పట్టణం ఖమ్మం రూరల్ లో ట్రాఫిక్ మళ్లింపులు
- కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్

**చర్చ, ఖమ్మం:** జనవరి 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ రేవంత్ రెడ్డి మరియు మంత్రులు ఖమ్మం పట్టణం మరియు ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో పర్యటిం చనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మం నగరం మరియు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు మరియు ఆంక్షలు అమ లు చేయబడతాయి.వాహనదారులు తప్పనిసరిగా ఈ మళ్లింపు మార్గాలను అనుసరించి పోలీసులకు సహకరించాలని కోరడమైనది.



**ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు**

ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు
- (రాజమండ్రి, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, అశ్వరావుపేట, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు నుంచి వచ్చే వాహనాలు) కల్లూరు వైరా నుండి సోమవారం విలేజ్ దగ్గర గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కొదుమూరు దగ్గర గ్రీన్ఫీల్డ్ హైవే దిగిఅల్లిపురం కొత్తగూడెం బోనకల్ రోడ్ ధంసలపురం బ్రిడ్జి కింద నుంచి మళ్లీ గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి పొన్నికల్లు ద్వారా హైదరాబాద్ వెళ్లాలి.

**హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు**
- ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా,వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగాలి ఇక్కడి నుండి ప్రకాశ్ నగర్ బ్రిడ్జి చర్చి కాంపౌండ్ ముస్తఫా నగర్ అల్లిపురం
-- కోదుమూరు నుంచి మళ్లీ గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి వెళ్లిపోవాలి

**సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు**
- ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ రఘునాథపాలెం (ఆపిల్ సెంటర్), లింగాల డోర్నకల్ మహబూబాబాద్ వరంగల్ వెళ్లాలి

**ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు**
- రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ నుంచి,ఎస్ఆర్ గార్డెన్ గోపాలపురం గొల్లగూడెం లకారం ద్వారా ఖమ్మం పట్టణంలోకి ప్రవేశించాలి.

**వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు**
- ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ నాయుడుపేట గాంధీ చౌక్, చర్చి కాంపౌండ్ ముస్తఫా నగర్ అల్లిపురం కోడుమూరు మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కాలి.

- **ప్రజలకు విజ్ఞప్తి :** జనవరి 18వ తేదీన ఖమ్మం సిటీ మరియు ఖమ్మం రూరల్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, అత్యవసర పనులు ఉంటే తప్ప వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం

- పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి
- ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**చర్చ, కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి:** వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపుబహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ప్యూన్ బస్తీ, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా ప్రచార జాతుల ద్వారా విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని, కరపత్రాలు, పోస్టర్లు, మీడియా మాధ్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు, ప్రతి గడపకు బహిరంగసభ సమాచారాన్ని చేరవేశామని,
లక్షమంది జిల్లా నుంచి స్వచ్ఛందంగా ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు,





జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, నాయకులు నూనావత్ గోవిందు, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, శాపావత్ రవి, మోతిరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ మరియు మెయిన్ వర్క్ షాప్ లో గుర్తింపు సంఘం, ఏఐటీయుసి గేట్ మీటింగ్

- ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ పార్టీ శతాబ్ది వేడుకల ముగింపు భారి బహిరంగ సభకు సింగరేణి కార్మికులు ఆహ్వానించిన ఏఐటియుసి నేత మిరియాల రంగయ్యా



**చర్చ సింగరేణి కొత్తగూడెం :** కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ మరియు మెయిన్ వర్క్ షాప్ లో శుక్రవారం ఉదయం గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశం లో అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరుగు సీపీఐ పార్టీ శతాబ్ది ముగింపు బహిరంగ సభ కు సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఎన్నికైనప్పటినుండి ఇప్పటివరకు కార్మికుల సమస్యలపై పోరాడుతూనే ఉందని అన్నారు,కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు సొంత ఇంటి పథకం అమలుచేయాలని, పెరిక్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని, మారుపేర్ల సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుంది అని మండిపడ్డారు. సి డఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికులసమస్యలను వెంటనే పరిష్కరించాలి అన్నారు. ఫిబ్రవరి 12న నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మె కు అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ లలో కార్మికులు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చెయ్యాలని కోరారు. అదేవిధంగా ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన దగ్గరనుండి కార్మికుల పక్షాన నిలబడి అనేకకార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంది అన్నారు. అదేవిధంగా శీతాకాలం అసెంబ్లీ సమావేశం లో ఏఐటీయూసీ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కార్మిక సమస్యల పై మాట్లాడడం వలన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,బట్టి విక్రమార్క సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారని గుర్తు చేశాను. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట, కార్పొరేట్ కార్యదర్శి ఎస్ వి రమణ మూర్తి, సహాయ కార్యదర్శి రాము, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సెంట్రల్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ నరేష్, అడ్వైజర్ రాజేశ్వరరావు, బి. రవీందర్, శ్యామ్, నరసింహ రామ్మోహన్, మెయిన్ వర్కుషాప్ పిట్ సహాయ సెక్రెటరీ దినేష్ సత్యనారాయణ మల్లయ్య అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపారావుపై రూ. 50 లక్షల రివార్డు

- మావోయిస్టులపై చివరి యుద్ధానికి కౌంట్?డౌన్
- మరో కీలక నేతనే టార్గెట్
- దండకారణ్యంలో మావోయిస్టులు వందమందికి పైగా ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు
- వీరిలో అత్యంత కీలకమైన నాయకుడిగా పశ్చిమ బస్తర్ డివిజన్ కార్యదర్శి పాపారావు



**చర్చ, చర్ల:**

- కేంద్రం మావోయిస్టులపై చివరి యుద్ధానికి కౌంట్ డౌన్ మొదలు పెట్టింది
- దేశంలోని మావోయిస్టులకు పెట్టని కోటగా రూపొందిన ఛత్తీస్ ఘడ్ లోని మరో కీలక నేతపై కన్నేసింది
- ఉద్యమంలోని కీలక నేతల్లో ఒకరైన సున్నం చంద్రయ్య ఏ మంగు ఏ 'పాపారావు' లక్ష్యంగా కేంద్ర బలగాలు వేటకు సిద్ధమౌతున్నాయి

### పశ్చిమ బస్తర్ డివిజన్ కు కార్యదర్శిగా

- సుక్మా జిల్లా నిమ్మలగూడెం (భద్రాద్రి జిల్లా చర్ల మండలం శివారు 24 కిలోమీటర్ల దూరం) గ్రామానికి చెందిన పాపారావు ఐఖ్యూజవీ (దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు) నుంచి పశ్చిమ బస్తర్ డివిజన్ కు కార్యదర్శిగా ఎదిగాడు
- నక్సల్స్ వ్యతిరేఖ ఆపరేషన్ లలో కీలకంగా వ్యవహరించే (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) పాపారావును లక్ష్యంగా ఎంచుకుంది
- పార్టీలో అత్యంత కీలకమైన భార్సె దేవా సహా అనేకమంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే అయినా మావోయిస్టు పార్టీకి చివరి అస్త్రంగా, వెన్నుదన్నుగా నిలుస్తున్న పాపారావుపైనే కన్ను పడింది

### నిఘా వర్గాల అంచనా ప్రకారం

- ఛత్తీస్ ఘడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరించే బీజాపూర్ జిల్లాలో ఇప్పటి వరకు యుద్ధ తంత్రంలో ఆరితేరినవారు సుమారు వంద మందికి పైగా చురుకైన మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి
- వీరిలో పాపారావు అత్యంత కీలకమైన నాయకుడు, ఈయనను అత్యంత ప్రమాదకరమైన, ప్రతిభావంతమైన వ్యక్తిగా పరిగణిస్తున్నాయి
- బలగాలతో దాగుడు మూతలు ఆడుతూ దట్టమైన అడవులు, స్థానిక నెట్వర్క్, తన పదునైన వ్యూహాలతో పాపారావు నిత్యం తప్పించుకుంటున్నాడు

### ప్రధాన దాడుల్లో సూత్రధారి

- పాపారావును బంధించేందుకు బలగాలు ఉన్నతస్థాయి వ్యూహాలతో అడుగులు వేస్తున్నాయి
- దశాబ్దాలుగా మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన బీజాపూర్ జిల్లాలో ఇతడు చురుగ్గా ఉన్నాడని, అనేక ప్రధాన దాడుల్లో సూత్రధారి అని చెబుతున్నాయి
- కుత్రు - బెద్రే రోడ్డులో జరిగిన ఐఈడీ పేలుడుకు ప్లాన్ చేసింది పాపారావు అని పేర్కొంటున్నాయి
- అనేక మంది జవాన్ల మృతికి కారకుడు అని స్పష్టం చేస్తున్నాయి
- ఇతడిపై రూ. 50 లక్షల రివార్డు ప్రకటించారు

### జనవరి 31 వరకే గడువు

- పాపారావు లొంగిపోవడానికి భద్రతా బలగాలు ఈ నెల 31 వరకు గడువును నిర్దేశించినట్లుగా తెలుస్తుంది
- ఈలోగా లొంగిపోకుండా ఉంటే సంయుక్త ఆపరేషన్ తప్పదనే సంకేతాలు ఇస్తున్నాయి
- బలగాలు నిర్దేశించిన గడువు మరో 16 రోజుల్లో ముగుస్తుంది
- మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి ఏ సంగ్రామ్, గణపతి వంటి వారి లొంగుబాటు లేదా ఎన్కౌంటర్లతో బస్తర్ ను నక్సల్స్ రహితంగా ప్రకటించేలా భద్రతా బలగాలు సన్నాహాలు చేస్తున్నాయి

### అజ్ఞాతంలో 52 మంది

- కాగా ఈ ఉద్యమంలో చేరి వివిధ కారణాలతో అజ్ఞాతంలోకి వెళ్లిన మావోయిస్టు కేడర్ ఆచూకి ఇప్పటికీ దొరకలేదు
- ఒక్క మన రాష్ట్రం నుంచే ఇలా 35 మంది జాడ తెలియకుండా పోయింది
- పక్కా సమచారంతో నిఘా వర్గాలు ఈ లెక్కను తేల్చాయి
- ఉద్యమంలో వివిధ హోదాల్లో పని చేసిన వీరందరూ ఇప్పటి వరకూ ఎక్కడున్నారనే విషయంపై స్పష్టత లేకుండా పోయింది
- ఏదైనా బలమైన కారణంతో అజ్ఞాతంలోకి వెళ్లడం వేరు కానీ అజ్ఞాతంలో ఉంటూ ఆచూకీ లేకుండా పోవడం మాత్రం అరుదైన అంశమే
- మావోయిస్టుల లొంగుబాట్ల నేపథ్యంలో కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది
- మన రాష్ట్రం నుంచి 52 మంది ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నట్లు తెలంగాణ నిఘావర్గాలు పేర్కొన్నాయి
- వీరిలో 17 మంది మాత్రం ఇప్పటికీ మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నట్లు గుర్తించినా, మిగిలిన 35 మంది ఆచూకీపై స్పష్టత లేనట్లు వెల్లడైంది
- తాజాగా లొంగిపోయిన మావోయిస్టులను ప్రశ్నించిన అనంతరం నిఘా వర్గాలు ఈ నిర్ధారణకు వచ్చాయి
- ఆపరేషన్ కగార్ అంతిమ దశకు చేరుకుంటున్న నేపథ్యంలో అలాంటి వారి వివరాలతో కూడిన నివేదికను తాజాగా నిఘా వర్గాలు రూపొందించాయి

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక కైట్స్ పండుగ

- చిన్నారులతో కలిసి కైట్స్ ఎగరవేసిన నాగ సీతారాములు
- కైట్స్ ను జాగ్రత్తగా ఎగరవేయాలని వారికి పలు సూచనలు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు





**చర్చ, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు కొత్తగూడెం పట్టణం యువత , చిన్నారులతో కలిసి కైట్స్ ఎగరవేశారు . ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక కైట్స్ పండుగని ఆయన అంటూ , పూర్వకాలంలో రాజులు కైట్స్ ద్వారా సమాచారాన్ని పంపించేవారని ఆయన అంటూ , చిన్నారులు డాబాలు పైన , విద్యుత్ తీగలు , స్తంభాల దగ్గర కైట్స్ ఎగరవే వద్దని వారికి పలు సూచనలు చేస్తూ , యువత, చిన్నారులతో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని వారితో కలసి సరదాగా కైట్స్ ఎగరవేశారు .

## మేడారం భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలు



**చర్చ, ఇల్లందు:** మేడారం భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలుమేడారం సమ్మక్క-సారలమ్మ భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తెచ్చింది. జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా, వివిధ కారణాల వల్ల మేడారం వెళ్లలేని భక్తుల ఇంటి వద్దకే బంగారం ప్రసాదాన్ని చేర్చేందుకు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాదాయ శాఖ సహకారంతో, బంగారం ప్రసాదం ప్యాకెట్లో దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు కుంకుమ వస్తువులు అందజేయబడతాయి. దీనికి గానూ భక్తులు రూ.299/- చెల్లించాల్సి ఉంటుంది. www.tgsrtclogistics.co.in లో లేదా టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 040-69440069, 040-23450033 నంబర్లలో సంప్రదించవచ్చు.

## నగదు బహుమతిని అందజేసిన ఇంద్రాల సారయ్య



**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా గెలుపొందిన జట్టుకు ఐదువేల రూపాయలు నగదును అందజేసిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఇంద్రాల సారయ్య. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రికెట్ జట్టు సభ్యులందరిని సారయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, ఆరో వార్డు క్రికెట్ జట్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన

- బస్టాండ్ సెంటర్ లో జీవో ప్రతులను దగ్ధం





**చర్చ, కొత్తగూడెం:** కేంద్ర ప్రభుత్వం గత 11 సం?రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం (ప్రజల హక్కులను కాలరాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ రైతు వ్యతిరేక, కార్మిక చట్టాలను చేసింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జీవో ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. అమర్లపూడి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, బచ్చలకూర శ్రీను, ఏనుగు సాగర్, కందగట్ల సురేందర్, కోరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూ గత 11సం?రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ వంటి బదాపెట్టుబడి దారులకు కట్టబెడుతున్నది. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోట్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విలి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పనెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా అధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో జనవరి 16న జరిగే నిరసన ధర్నాల్లో భాగంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ప్రజలు, ఆధ్వర్యంలో 4 లేబర్ కోట్లను వ్యతిరేకెల్లాం. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కోట్లుగా సంక్షిప్తీకరించి చట్టాలు తీసుకువచ్చింది.

1. వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులు బాటు ఉందని ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు చేస్తున్నారు. 2, పారిశ్రామిక సంబంధాల కోడ్ అనగా కార్మికులు ట్రేడయూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం 3. సామాజిక భద్రత కోడ్ 2020, అసంఘటిత కార్మికుల ద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం 4 వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితులు కోడ్, కార్మికుల కొరకు కోడ్ల వలన గతంలో 100 మంది. కార్మికులు పని చేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన విధానాల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు. యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చేయడం, లేఆఫ్ చేయడం, సరైన రక్షణ చర్యలు కల్పించక పోవడం లాంటి స్వేచ్ఛ కల్పించారు. ఇప్పటికే ఫ్యాక్టరీల్లో ప్రమాదాల వల్ల వందలాది మంది చనిపోతున్నారని అన్నారు వారికీ కనీస నష్ట వరిహారాలు ఇవ్వడం లేదు. లక్షల కేసులు లేబర్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్నాయి. ఈ రంగంలో కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, సామాజిక న్యాయం పాటించడం, (రిజర్వేషన్లు) సామాజిక బాధ్యత నిర్వర్తించడం, పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా అక్రమ మార్గలద్వారా బిలియనీర్లుగా మారుతున్నారు. దేశ సంపదలో 1991లో 1 శాతం ఆస్తులు కల్గిన వారు, ఇప్పుడు ప్రస్తుతం 162 కుటుంబాలు. 25 శాతం దేశ సంపదను కల్గి ఉన్నారు. లక్షల కోట్లు మొండి బాకీలుగా బ్యాంకులకు రుణపడిఉన్నారు. ప్రస్తుత కోడ్ల వల్ల మరిన్ని వేల కోట్లు సంపదించడానికి, కార్మికుల వాస్తవ జీవన ఆదాయం తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతాయి. 29 చట్టాల స్థానంలో తెచ్చిన ఈ 4 కోట్లను పార్లమెంట్లో ఉపసంహరించుకునే వరకు సమైక్య ఉద్యమం కొనసాగిద్దాం.

### "వికపిత్ భారత్- జి. రామ్ జో" చట్టాన్ని రద్దు చేయాలి

వామపక్షాల పోరాట ఫలితంగా 2006 లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం -2006" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సం?రంలో 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి. దేశంలో మొత్తం వ్యయంలో 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రాలు భరించాలి. ఈ చట్టం ద్వారా కరువుల్లో కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది. ఈ కార్యక్రమం కింద 17-12-2025న 26.66 కోట్ల మంది పని చేస్తున్నారు. అందులో దళితులు 18.63 శాశం, గిరిజనులు 17.32 శాతం ఉపాధి పొందుతున్నారు. దేశంలో 741 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నది. వాస్తవ వ్యయం ఈ విధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు ఎం బిక్షం అన్న. కల్లన్న జాటోత్ కృష్ణ గోకినపల్లి ప్రభాకర్ ఆర్ బోస్ బానోతు. ధర్మ..బైరు వెంకన్న కల్లూరి కిషోర్ ఎం రాజశేఖర్ రమేష్ భానోత్ వీరన్న.తుపాకుల నాగేశ్వరావు ఎస్ కే ఉమర్ రాంమ్మూర్తి, మలుగూరి సుగుణ గుగులోతు రామచందర్ సాంబ గణేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి



చర్చ:- కోహెడ: మండలంలో :పరివేద క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియం లీగ్ సీజన్ వన్ లో గెలుపొందిన అంబేద్కర్ టీం సభ్యులను ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు ఏ తెలంగాణ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రేమిడి మల్లారెడ్డి సంక్రాంతి సందర్భంగా జనవరి 14 న పరివేద ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ సర్పంచ్ మీస కొమురయ్య,ఉప సర్పంచ్ పొన్నం బాలయ్య, పాలకవర్గం మరియు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రడపు రాజు, నాగెల్లి అశోక్, సీనియర్ నాయకులు కాత శ్రీకాంత్ చే ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మూడు జట్లు పాల్గొనగా, అంబేద్కర్ టీం సెమీఫైనల్,ఫైనల్ లో గెలుపొంది విజయం సాధించడం జరిగింది. ఇందులో గెలిచిన టీమ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందే రాకేష్, సెమీ ఫైనల్ లో ఓడిన టీం లో కలికోట రణదీప్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందజేశారు.

గెలుపొందిన జట్టు సభ్యులందరికీ ట్రోఫీ బహుకరించడం జరిగింది, ఇందులో పరివేద గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, పాలకవర్గం, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయులు రెమిడి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ఈ సహాయ సహకారాలు ప్రతి సంవత్సరం ఉంటాయని పాల్గొన్న అతిథులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి మాట్లాడుతూ మా తండ్రి జ్ఞాపకార్థం దివంగత రేమిడి సుదర్శన్ రెడ్డి పేరిట ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు నగదును అందజేస్తానని తెలిపారు.

## దేశ ఆర్థిక వ్యవస్థలో విశ్వకర్మల పాత్ర కీలకం






చర్చ :-బ్యూరో కరీంనగర్ :"విశ్వకర్మ బ్రాహ్మణులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం దాదాపు రూ.13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈరోజు కరీంనగర్ లోని మొగ్దుంపూర్ లో విశ్వబ్రాహ్మణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖద్వార నిర్మాణ పనుల్లో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరై శంకుస్థాపన చేశారు. గత 11 సంవత్సరాల్లో భారత ప్రభుత్వం విశ్వకర్మ సమాజానికి చెందిన సంప్రదాయ వృత్తిదారుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించిందన్నారు.

స్కిల్ ఇండియా, డీడీయూ జీకేవై వంటి కార్యక్రమాల ద్వారా విశ్వకర్మలకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు బండి సంజయ్ 41 డివిజన్ వావిలాలపల్లి లో కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అట్లాగే 46వ డివిజన్ లో కేబీ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండారు వేణుతోపాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎరైవ్ అలైవ్" పై అవగాహన



చర్చ బెల్లంపల్లి :మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం, మున్సిపల్ కార్యాలయం, సింగరేణి ఏరియా హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఎరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, మద్యం తాగి వాహనం నడపకూడదు, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని, పాదచారులకు మార్గం ఇవ్వాలి, స్పీడ్ లిమిట్ పాటించాలి, వాహనాలను ఓవర్‌లోడ్ చేయరాదని సూచించారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలి. ఒక చిన్న అజాగ్రత్త ఒక ప్రాణాన్ని తీస్తుంది. 'ఎరైవ్ అలైవ్ అంటే మీరు సురక్షితంగా చేరుకోవడం మీ చేతుల్లోనే ఉంది అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు, ప్రజలు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేస్తామని సీఐకి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పోలీస్ సిబ్బందితో పాటు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పాండురంగ చారి , స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులు, పాదచారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గు




చర్చ బెల్లంపల్లి : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రవీందర్ నగర్ గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఓ ఇంటి ముందు వేసిన రంగురంగుల ముగ్గు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ముగ్గులో రైతు, ఎద్దులు, పంట పొలాలు, గాలిపటాలు, సూర్యుడు వంటి సంక్రాంతి పండుగకు సంబంధించిన విశేషాలను కళాత్మకంగా చిత్రీకరించారు.వివిధ రంగుల వినియోగంతో, ప్రత్యేకమైన డిజైన్‌తో రూపొందించిన ఈ ముగ్గు పండుగ శోభను మరింత పెంచింది. కుటుంబ సభ్యులు, చిన్నారులు కలిసి ఆనందోత్సాహాలతో ముగ్గు వేయడం గ్రామీణ సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పింది. ఈ అందమైన ముగ్గును వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం ఆసక్తిగా వచ్చి ప్రశంసలు కురిపించారు.సంక్రాంతి పండుగ ఆనందాన్ని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన ఈ ముగ్గు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

- రేపు ఖమ్మంలో సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు
- లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- అరుణ వర్ణంగా భద్రాద్రి జిల్లా కేంద్రం
- భారీ హోర్డింగ్లు, కటౌవుట్లు, సైన్బోర్డులు
- జిల్లా నుండి 15వేల వాహనాల్లో 70వేల మంది తరలింపు
- కూనంనేని సారథ్యం, పాషా ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

చర్చ, కొత్తగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై 100సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమే గర్వించేలా ఖమ్మం గుమ్మంలో రేపు (ఆదివారం) శత వసంత ఉత్సవాల ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరగనుంది. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం అనే నినాదం మార్మోగుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సారథ్యం, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలో శత వంసత ఉత్సవాల ముగింపు సభవిజయవంతానికి పనులు పూర్తయ్యాయి.భారత స్వతంత్రాని కంటే ముందే 1925 సం. డిసెంబర్ 26న కాన్పూరులో సిపిఐ ఆవిర్భవించింది. భారత దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలుత నినదించిన ఏకైక పార్టీ సిపిఐ. బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం సిపిఐ రాజీలేని పోరాటం సాగిస్తుండటంతో తట్టుకోలేని బ్రిటీష్ పాలకులు ఆ రోజుల్లో పార్టీపై నిషేదాన్ని విధించారు. పలు రకాల కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ల పాలు చేశారు. అయినప్పటికీ ఎక్కడ బెనుకు; తొనుకు లేకుండా కార్మిక, విద్యార్థి, యువజ, రైతు, మహిళా, తదితర ప్రజా సంఘాలను బలంగా నిర్మించి వెట్టి చాకిరీ, దోపిడీ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఆ నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు, త్యాగాలు, రక్త తర్పణాలతో ప్రజలు మెచ్చిన పార్టీగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని ముందుకు సాగుతోంది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సిపిఐ చేసిన, చేస్తున్న అనేక పోరాటాలు పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాయి. నిరంకుశ నిజాంకి వ్యతిరేకంగా సాగించిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలు చేశారు. భూమి లేని




నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని సిపిఐ పంచింది. ఈ క్రమంలో నిజాం పాలన నుండి సుమారు మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించింది. అదే విధంగా చిన్నరాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించిన సిపిఐ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలినాళ్ల నుండి తన గళాన్ని వినిపించింది. ఆఖరికి తెలంగాణ మలిదశ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషించి స్వరాష్ట్ర సాధనలో తనదైన పాత్రను కమ్యూనిస్టు పార్టీ పోషించింది. ఈ వందేళ్ల మహత్తర ఉద్యమాల ప్రయాణంలో సిపిఐ చేసిన అనితర త్యాగాలు, అలు పెరగని పోరాటాలు అజరామరం.

జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదలుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది.

జిల్లా నుండి 70 వేల మంది : ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీలు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు.

జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదలుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది.

జిల్లా నుండి 70 వేల మంది ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీలు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు.ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్జిత్ కౌర్, జి.కె.కాంగో, రామకృష్ణ పాండ, అనీరాజా, గిరీష్ శర్మ, కె ప్రకాష్ బాబు, సందోష్ కుమార్, ఎంపి సంజయ్ కుమార్, వల్లా వెంకటరెడ్డి, కె రామకృష్ణ, పల్లబ్ సేన్ గుప్త, సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ తదితరులు హాజరు కానున్నారు.

## విజయవంతం గా ముగిసిన సంక్రాతి వాలిబాల్ కబడ్డీ క్రీడలు

- విజేతల కు బహుమతి లు అందచేసిన నాయకులు
- ప్రశ్నించేతత్వం వైపు యువత ఆలోచించాలి
- నిరుద్యోగ సమస్య లపై యువత భగత్ సింగ్ స్పూర్తితో పోరాడాలి

చర్చ, ఇల్లందు:ఇల్లందు మండలం పోలారం పంచాయితీ లో సంక్రాతి పండగ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘశీ పి వై ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ క్రీడలు శు క్రవారం విజయవంతం గా ముగిసాయి.అనంతరం మోతిలాల్, నరసింహారావు, మోడెం వెంకన్న, టీపీటీఫ్ జిల్లా నాయకుడు బాలు మాట్లాడుతూ నేటి యువత క్రమశిక్షణ తో దేశభక్తి తో ఉండాలని, డ్రగ్స్, గంజాయి, గుట్కా, మత్తు పదార్థాల కు



దూరంగా ఉండాలని, గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించడం లో విఫలం అయింది అని, గ్రామీణ క్రీడలను పట్టించుకోవడం లేదని, యువత బ్రష్టు పట్టిన సమాజం ని దుమ్ము దూలపాలని,రాజకీయం లో అవినీతి ఎక్కువైంది అని, నిజాయితీ గల యువత నేడు రాజకీయలకు దూరం గా ఉన్నారు అని, ప్రజల గురించి యువత ఆలోచించాలని అన్నారు.

అనంతరం గెలిచినవిజేత లకు పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ వాంకుడోతూ మోతిలాల్, న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,మోడెశీ వెంకన్న, టీపీటీఫ్ జిల్లా నాయకులు బాలు, రమేష్, సర్పంచ్ సరోజ, సొరట్ లు బహుమతి లు అందచేశారు, ఈ కార్యక్రమం స్థానిక నాయకులు హార్య,మంగ్య, సీత రాములు, సర్పంచ్ అంజలి, మాజీ సర్పంచ్ సొరట్,బిక్షశీ,బానోత్ కిషన్,సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల నాయకుడు కోటన్న,గాంధీ,కిరణ్ స్థానిక వ్యాపారస్థులు ఉమామహేష్, ఉపేందర్, వీరన్న, దారావత్ రవి,రాజన్, రాజన్, వెంకన్న, తోడుసు రామచంద్రయ్య, సాంకు,షేకర్, పి వై ఎల్ నరేష్, రమేష్,బావుసింగ్, తరచంద్, సాంబ, సంతు,లచ్చు తదితరులు పాల్గొన్నారు.కబడ్డీ మొదటి విజేత - బద్రు తండా 10016-/రూపాయలు, రెండవ విజేత - బొంబాయి తండా 5016/-రూపాయలు నగదు అందచేశారు గ. వాలిబాల్ మొదటి బహుమతి 10016/-పోలారం వజ్జ వారిగుంపు రెండవ బహుమతి బొంబాయి తండా కి 5016/- రూపాయలు నగదు ను అందచేశారు.

## పార్కు నిర్మాణ పనులకు భూమి పూజ..

చర్చ,గోదావరిఖని: మెడికల్ కాలేజి సమీపంలో సింగరేణికి సంస్థ ఖాళీ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నిర్మాణ పనులకు ఆర్జీ వన్ జియం లలిత్ కుమార్ , ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నిర్మాణ పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఈ ప్రాంత ప్రజలు వారి కుటుంబ సభ్యులు ఆహ్లాద వాతావరణంలో సేద తీరేందుకు సుందరమైన నూతన పార్క్ ఏర్పాటు చేసి త్వరలోనే



అందుబాటులోకి తీసుకు రానున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ జియం లలిత్ కుమార్, ఇంచార్జ్ యస్. ఓ. టు జియం యల్ రమేష్ ,ఏఐటియుసి నాయకు రాలు పద్మ,ఎజియం వర్క్ షాఫ్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, , పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, కమ్యునికేషన్ సెల్ అధికారి హనుమంతరావు, సింగరేణి అదికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

- ఖని లో జనసేవాదళ్ శిక్షణ శిబిరం



చర్చ,గోదావరిఖని:భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే ఎర్రసైన్యం కవాతుకు గోదావరిఖని లో జనసేవ దళ్ శిక్షణ శిబిరాన్ని స్థానిక భాస్కరరావు భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించిన అనంతరం దేశంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై మహిళలకు రక్షణ లేకపోవడంపై



ఒక దృఢమైన రక్షణ కవచంగా భారతదేశానికి ఎర్రసైన్యం ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధంగా జన సేవాదళ్ ను అప్పటి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనసేన శిక్షణలో పాల్గొనే ప్రతి కార్యకర్త సమాజంలో జరిగే చెడుకు వ్యతిరేకంగా పోరాడే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో నైతికంగా దృఢమైన సంఘం జనసేవ దళ్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఐదు లక్షల మంది కార్యకర్తలతో భారీ బహిరంగ సభను ఖమ్మంలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు శిక్షణ తీసుకున్న కార్యకర్తలంతా హాజరై ఎర్రసైన్యం కవాతులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జనసేవా దల్ శిక్షణ శిబిరంలో నాయకులు గోసిక మోహన్ ,గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె కనకరాజ్, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ,శనిగరపు చంద్రశేఖర్,మార్కాపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం, రంగు శీను, మానస్ కుమార్, నవీన్, శివ సుధీర్, సాగర్, బండారి సదానందం, సురేష్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం..

- కార్పొరేషన్ ఎన్నికల్లో
- కాంగ్రెస్ కు పట్టం కట్టండి..
- కరీంనగర్‌ను ఖతర్నాక్‌గా
- అభివృద్ధి చేస్తాం..
- పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు..
- కరీంనగర్లో వినూత్నంగా బస్తీబాట కార్యక్రమానికి శ్రీకారం..
- కాంగ్రెస్ నాయకులతో కలిసి 30 డివిజన్ ప్రజలతో మమేకం..







**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన అనంతరం కరీంనగర్‌కు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నగరాన్ని ఖతర్నాక్‌గా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు.కరీంనగర్ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యంతో శుక్రవారం రాత్రి వెలిచాల రాజేందర్ రావు'బస్తీబాట' పేరిట కాంగ్రెస్ నేతలతో కలిసి వినూత్న కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. నగరంలోని30 డివిజన్ లో కాంగ్రెస్ నాయకుడు కళ్ళేపల్లి బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ప్రజలతో రాజేందర్రావు మమేకమయ్యారు. ఇంటింటా తిరుగుతూ మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ వంటి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సమస్యలు నోట్ చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా వరదలా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని కరీంనగర్ ను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మరి ఏ పార్టీతోను అభివృద్ధి సాధ్యం కాదని కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా కల్పించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పట్టణ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో నగరాభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణలో ఎలాంటి లోటు ఉండదని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే కరీంనగర్ రూపురేఖలే మారుతాయని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు.బస్తీబాట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లెపల్లి బాలరాజు, గండి రాజేశ్వర్, ఎండి సలీం, బట్టు వరప్రసాద్, గండి శ్యామ్, గండి గణేష్, కాసారపు కిరణ్ కుమార్ సలీం, డివిజన్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 క్యాలెండర్ 16 వ రోజు కార్యక్రమం





**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 క్యాలెండర్ 16 వ రోజు కార్యక్రమం లో భాగం గా జిల్లా రవాణాశాఖ డి.టి.సి పి.పురుషోత్తం గారి ఆదేశాల మేరకు డి.టీ.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి నేతృత్వం లో సినిమా థియేటర్ల లోపల రీల్స్ ,స్లైడ్స్, మరియు వీడియో క్లిప్పింగ్ ల ద్వార ట్రాఫిక్ నియమాల అమలు,రహదారి ప్రమాదాల నివారణ చర్యలు,రోడ్డు భద్రత కు సంబంధించిన అవగాహన కార్యక్రమాల ను నిర్వహించే క్రమం లో కరీం నగర్ పట్టణం లోని మమత థియేటర్ ను సందర్శించడం జరిగింది.థియేటర్ లో నడుస్తున్న మన శంకర వర ప్రసాద్ సినిమా మ్యాట్నీ షో విడుదలైన తర్వాత ఆ సినిమా చూసిన వీక్షకులతో పాటు ఫస్ట్ షో చూడడానికి వచ్చిన ప్రేక్షకుల ను ఉద్దేశించి డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి మాట్లాడుతూ మానవ జీవనం లో అత్యంత ఉత్సాహాన్ని కలిగించి వారిని వారి వారి దినచర్య ల పట్ల కార్యోన్ముఖులను చేసే బలమైన సాధన మైన వినోదాన్ని పంచే సినిమాల లో హీరోలు చేసే ఫీట్లను యధాతథం గా ప్రాక్టీస్ చేస్తూ ప్రమాదాల బారిన పడరాదనీ,వివిధ వాహనాల లో రహదారుల పై ప్రయాణం చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాల ను త్రికరణ శుద్ధి గా పాటించాలని హెల్మెట్ లేకుండ ద్విచక్ర వాహనాల ను ,సీట్ బెల్ట్ ధరించకుండా కార్లు తదితర ఫోర్ వీలర్లను నడపరాదని,అదే విధం గా మద్యం సేవించి గానీ , నిద్ర మత్తు లో గాని ,అలసట గా ఉన్నప్పుడు గానీ వాహనాల ను నడుపుతూ ప్రమాదాల ను కొని తెచ్చుకోరాదని హితవు పలికారు. రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్ మాట్లాడుతూ దేశం లో, రాష్ట్రం లో 37 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల క్యాలెండర్ లో 16 వ రోజు కార్యక్రమం లో వినోదం కోసం సినిమాలు చూడడానికి వెళ్లే వారికి మరియు పబ్లిక్ ప్రదేశాల లో సంచరించే వారికి రహదారి భద్రత పై అవగాహన కల్పించే క్రమంలో స్థానిక మమత థియేటర్ లో సినిమాను చూడడానికి వచ్చిన ప్రేక్షకుల ను కలవడం జరిగిందని, థియేటర్లో సినిమా చూడడానికి వచ్చిన మీరంతా భద్రత తో మీమీ ఇండ్ల ను చేరుకుని థియేటర్లో మీరు పొందిన సంతోషాన్ని మీకిష్టమైన కుటుంబ సభ్యుల తో పంచుకోవాలంటే మీరంతా రహదారి భద్రత నియమాల ను పాటించాలని చెప్పారు.ఓ వైపు మోర్త్ మరో వైపు మన రాష్ట్ర రవాణాశాఖ ఎంతో అంకిత భావం తో ఈ మాసోత్సవాల ను నిర్వహిస్తున్న నేపథ్యం లో కరీం నగర్ జిల్లా రవాణాశాఖ పట్టణ రహదారుల ను ప్రమాదాల రహిత రహదారులు గా మార్చడానికి కృషిచేస్తుందని చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమం లో యమ్.వి.ఐ రవి కుమార్ ,ఏ. యమ్.వి.ఐ స్రవంతి తో పాటు రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటికి వీధి పోటు ఉంటే.. రెండు వాకిళ్లు ఉంటే.. వాస్తు ప్రకారం ఏం చేయాలి




ఇల్లు కొనే సమయంలో కొన్నిసార్లు అంతకు మించిన అవకాశం కనపడకపోవడంతో ఎక్కడో ఒకచోట రాజీపడి తీసుకుంటుంటాం. అలాగే వాస్తు సమస్యలు ఉన్నా నిపుణులతో సంప్రదించి పరిష్కరించుకుందామని భావిస్తుంటారు. ఇల్లు నిర్మించుకోవడం, లేదంటే ఫ్లాట్ తీసుకోవడం అనేది ప్రతి ఒక్కరికి జీవితకాలపు కల. అందుకే చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని ఇళ్లకు రెండు వాకిళ్లు ఉంటాయి. మరికొన్ని ఇళ్లకు వీధిపోటు ఉంటుంది. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు ఏం చేయాలనే విషయాన్ని తెలుసుకుందాం.ఒక్కో ఇంటికి రెండు వాకిళ్లు ఉంటాయి.కొన్ని ఇళ్లకు తూర్పు, ఉత్తరం ఉంటాయి.మరి కొన్ని ఇళ్లకు పడమర, దక్షిణం ఉంటాయి.పడమర ఇంటికి రెండు ద్వారాలున్నప్పుడు ఏం చేయాలంటే..

ఇంటి యజమాని నైరుతి నుంచి బయటకు వెళ్లాలి.పడమర వాయువ్యం నుంచి అయితే ఇంకా మంచిది.

దక్షిణ నైరుతిలో దారి ఉంటే దాన్ని మూసేయాలి.వీధిపోటు ఉన్నంత మాత్రాన చెడు జరగదు.కొన్ని వీధిపోట్లు చాలా మంచి ఫలితాలనిస్తాయి.వీధిపోటు ఉత్తర ఈశాన్యంలో ఉంటే మంచి మేలు కలుగుతుంది.అయితే ఉత్తర వాయువ్యంలో మాత్రం ఉండకూడదు.ఒకవేళ ఉంటే స్థలాన్ని విభజించి, గోడ కట్టుకోవాలి.దీనివల్ల వీధిపోటు సమస్య తలెత్తదు.

అవసరాన్ని బట్టి ఆ స్థలం వాడుకోవచ్చు.వాస్తు నిపుణులను సంప్రదించి మరిన్ని సలహాలు తీసుకోవచ్చు.


వీధిపోటు పడమర, దక్షిణం ఉంటేనే జాగ్రత్తలు తీసుకోవాలి.వీధిపోటు ఉన్న దిక్కులో బగువా అద్దం అమర్చాలి.

ఎత్తయిన ప్రహరీగోడ కడితే చాలా మంచిది.ఆ గోడను మిగిలిన గోడలకంటే ఎత్తుగా, మందంగా కట్టాలి.

వీధిపోటు వైపు ఉన్న గోడకు ముదురు రంగులు వేయాలి.అలాగే దానిపై స్వస్తిక్ చిహ్నం వేయాలి.

సింహద్వారం దగ్గర బయటకు చూసే గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.వీధిపోటు సింహద్వారానికి తగలకుండా చూసుకోవాలి.ఒకవేళ తగులుతుంటే కొంచెం పక్కకు జరుపుకోవాలి.

## ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో గడపగడపకు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**చర్చ, ఇల్లందు:**ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య కి అపూర్వ స్వాగతం పలికిన సత్యనారాయణపురం ప్రజానికం. గౌరవ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలు కుటుంబాలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే. వార్డులో నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లు ఎమ్మెల్యే చే ప్రారంభం. ప్రజా ప్రభుత్వంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళను గౌరవ ఎమ్మెల్యే పరిశీలన. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రచారం సాగించిన ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుస్తూ అభ్యర్ధి ఎవరైన పుర పోలులో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

- మంత్రి సీతక్క ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన మంత్రి, ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్




**చర్చ:-బ్యూరో కరీంనగర్ :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు ఆర్ అండ్ బీ ఆద్వర్యంలో కొనసాగుతుండగా, శుక్రవారం మంత్రి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ విస్తరణ పనులు, మ్యాపులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలో అంగారక యోగంతో ఈ రాశులవారికి అన్నీ కష్టాలే



వేద జ్యోతిషశాస్త్రంలో రాహువు మరియు కుజుడు కలయిక అంగారక యోగాన్ని ఏర్పరుస్తుంది. ఫిబ్రవరి మాసంలో కుజుడు కుంభరాశిలోకి ప్రవేశిస్తాడు. అక్కడ అప్పటికే ఉన్న రాహువుతో సంయోగం చెంది అంగారక యోగాన్ని ఏర్పరుస్తారు. అంగారక యోగం జ్యోతిష్య శాస్త్రంలో అశుభ యోగంగా చెబుతారు. ఈ యోగం ప్రభావం వల్ల కొన్ని రాశులవారికి ప్రతికూల ఫలితాలు వస్తాయి. వారు ఆర్థిక నష్టాలను, ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం.

కర్కాటక రాశిఅంగారక యోగం ఏర్పడడం వల్ల కర్కాటకరాశి జాతకులకు ప్రతికూల ఫలితాలు వస్తాయి. ఈ యోగం మీ రాశిలో 8వఇంట్లో ఏర్పడుతుంది. ఈ సమయంలో మీరు లైంగికవ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రమాదాలు జరిగే అవకాశం కనిపిస్తుంది. ఈ సమయంలో కొత్త పని ఏది చేపట్టకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ చేపడితే నష్టాలను చూడవలసి వస్తుంది. జీవిత భాగస్వామితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది.

కన్యారాశిరాహువు మరియు కుజుడు కలయిక కారణంగా ఏర్పడే అంగారక యోగంతో కన్యారాశి జాతకులు నష్టాలను చవి చూస్తారు. ఈ సమయంలో కన్యా రాశి వారికి సంచార చార్ట్ లోని ఆరవ గృహంలో ఈ కలయిక జరగడం వల్ల ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. కోర్టు కేసులలో వైఫల్యాలను చూస్తారు శత్రువులు ఆధిపత్యాన్ని చలాయిస్తారు.

## వీటి సూప్.. సూపర్: అలోవిరాను మించిన ప్రయోజనాలు



వేడివేడి సూప్ మంచి రుచిని అందించడమే కాకుండా, శరీరానికి వెచ్చదనాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. ఇంటి వద్దే సూప్ తయారుచేసుకున్నప్పుడు, అందులో వాడే కూరగాయలు, మాంసం వంటి వాటి పోషక విలువలు పూర్తిగా ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిలో మునక్కాయ ఓ భాగం. వీటిని కూర, సాంబార్ లల్లో వేసుకోవడంతో పాటు సూప్ గా కూడా తీసుకోవచ్చు. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంత మేలు కలగిస్తుందీ సూప్.మునగకాయ సూప్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సీ, విటమిన్ ఏ రోగనిరోధక కణాలను క్రియాశీలం చేసి, శరీరం సహజ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో వ్యాధుల బారి నుండి రక్షణ లభిస్తుంది. మునగకాయలోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అలాగే ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అదేవిధంగా మునగాకుల్లోని ఐరన్, మెగ్నీషియం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉంచే శక్తిని అందిస్తాయి.ఇవి కాకుండా, మునగలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఒత్తిడి, వృద్ధాప్య ఛాయల నుండి రక్షిస్తూ, స్పష్టమైన, కాంతివంతమైన చర్మాన్ని అందిస్తాయి. మునగలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే సమ్మేళనాలు ఉండటం ద్వారా శరీర శక్తికి, మంచి మానసిక స్థితికి దోహదపడుతుంది. కాల్షియం, ఫాస్పరస్‌లు అధికంగా ఉండటం వల్ల మునగ ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వాటి దృఢత్వానికి మద్దతునిస్తుంది.

# సంక్రాంతి వేళ దొంగల హల్‌చల్ చెంగిచెర్లలో భారీ చోరీలు



**హైదరాబాద్, జనవరి 16:** నగర శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగల ముఠా హల్‌చల్ చేసింది. సంక్రాంతి పండుగ సమయంలో చెంగిచెర్ల కాలనీలో గుర్తు తెలియని దొంగల ముఠా పలు ఇళ్లలోకి చొరబడి భారీ చోరీలకు పాల్పడింది. తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో దొంగల ముఠా చేతిలో కత్తులు, ఇతర ఆయుధాలతో చెంగిచెర్ల కాలనీలో సంచరించింది. ముందుగానే రెక్కీ చేసుకుని, కారులో వచ్చిన ఈ ముఠా దాదాపు 12 ఇళ్లలోకి చొరబడి నగదు, బంగారం, వెండి ఆభరణాలు, విలువైన వస్తువులను దోచుకుంది.వరుసగా ఇళ్లల్లో చోరీకి తెగబడ్డ దుండగులు ఆపై అక్కడి నుంచి పరారయ్యారు. తమ ఇళ్లలో దొంగతనం జరిగినట్లు గుర్తించిన బాధితులు వెంటనే మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో కలిసి ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. చోరీ జరిగిన ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాల ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.పండుగ సమయంలో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోవడంతో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని అదునుగా భావించి దొంగలు ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. కాగా.. సంక్రాంతి సమయంలో స్వగ్రామలకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని, పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, సీసీటీవీలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచనలు చేశారు. త్వరలోనే దొంగల ముఠాను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# సంపత్ అక్రమాలపై విచారణ జరిపే దమ్ముందా

**హైదరాబాద్ :** ఏఐసీసీ నేత సంపత్ కుమార్ ప్రెస్‌మీట్లు పెట్టి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శిం చారు. సంపత్ కుమార్ చేసింది మొత్తం మట్టి దందాలే అని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ భ్రమర కాంట్రాక్టర్లును బెదిరించి రూ.8 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు. దీనిపై శ్రీ భ్రమర కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేశారని.. దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.మారణాయుధాలతో తమను బెదిరించారని శ్రీభ్రమర కాంట్రాక్టర్లు ఫిర్యాదులో పేర్కొన్నారని మన్నె క్రిశాంక్ తెలిపారు. కాంట్రాక్టులు రావాలంటే రూ.8కోట్లు ఇచ్చుకోవాలని బెదిరించారని తమ ఫిర్యాదులో వివరించారని పేర్కొన్నారు. సంపత్ అక్రమాలపై వెంటనే సిట్ విచారణ ప్రకటించాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో సంపత్ కుమార్ అన్నీ తప్పులే సమర్పించారని తెలిపారు. భూముల వివరాలపై తప్పుడు అఫిడవిట్ సమర్పిం చారని పేర్కొన్నారు. అసైన్డ్ భూములను సంపత్ కుమార్ తన



సతీమణిపై రిజిస్ట్రేషన్ చేయించాడని తెలిపారు. సంపత్ కుమార్ అబ్బాయి అక్రమ కంపెనీ గ్లోబెన్ ఇండస్ట్రీస్‌కి డైరెక్టర్గా ఉన్నాడని అన్నారు. అక్రమ కంపెనీలతో కాంట్రాక్టులు దక్కించుకుం టున్నారని ఆరోపించారు. గ్లోబెన్ ఇండస్ట్రీస్‌కే అన్ని కాంట్రాక్టులు ఎందుకు వెళ్తున్నాయని ప్రశ్నించారు.మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా అక్రమాలకే పాల్పడుతున్నారని క్రిశాంక్ తెలిపారు. వంద పడకల ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా జీతాలు ఇవ్వడం లేదని విమర్శించారు. మీడియా చానళ్లపై వేసిన సిట్‌లో సజ్జనార్‌ను పెడతారా? ఇంకో అధికారిని పెడతా రా అని ప్రశ్నించారు. ఆ సిట్‌కు సంపత్ కుమార్ బెదిరింపు ఆడియో టేప్‌లను అందజేస్తామని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగాల వివరాలను వెబ్‌సైట్లలో ఎందుకు పెట్టడం లేదని క్రిశాంక్ ప్రశ్నించారు. సంపత్ కుమార్ ఓకే అంటేనే కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. ఉద్యోగాల లిస్ట్ ఎందుకు సంపత్ కుమార్ దగ్గరకు వెళ్తుందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ యువత సంపత్ కుమార్ అక్రమాలపై ఆలోచించాలని సూచించారు. సంపత్ కుమార్ క్విడ్ ప్రోకోలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇసుక, మట్టి దం దాలపై విచారణ జరగాలన్నారు. సంపత్ కుమార్‌పై విచారణ జరిపించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని అడిగారు. సం పత్ విచారణకు రేవంత్ రెడ్డి రెడీనా అని సవాలు విసిరారు.

# నడిగడ్డలో వసూల్ రాజా తిరుగుతున్నాడు

**హైదరాబాద్ :** నడిగడ్డ ప్రాంతంలో వసూల్ రాజాలు తిరుగుతున్నారని ఎమ్మెల్యే విజయుడు విమర్శించారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ ఇసుక దందాను కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. దీనికి అడ్డువచ్చిన మండల అధికారులను వెంటవెంటనే బదిలీ చేయిస్తున్నాడని అన్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే విజయుడు మీడియాతో మాట్లాడుతూ.. సంపత్ కుమార్ వసూల్ రాజా అవతారం



ఎత్తాడని అన్నారు. ఈ వసూల్ రాజా భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు.సంపత్‌కు సుంకాలు కడితేనే నడిగడ్డలో పనులు జరుగుతున్నాయినడిగడ్డ ప్రజలను సంపత్ కుమార్ పచ్చి మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ నేత కిశోర్ విమర్శించారు. నడిగడ్డలో సంపత్ కుమార్ రెండు సార్లు ఓడిపోయాడని తెలిపారు. నడిగడ్డ సంపత్ ఇలాకా కాదని.. అయినా సంపత్‌కు సుంకాలు కడితేనే ఇక్కడ పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాపాలన అంటూ సంపత్ చేస్తున్న దందాలు అన్నీఇన్నీ కావని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు కూడా సంపత్ కుమార్ చేతిలోనే ఉన్నాయని ఆరోపించారు. సంపత్ కుమార్ చేయి తడిపితేనే నడిగడ్డలో పనులు జరుగుతాయని అన్నారు. ఆలంపూర్‌లో ప్రజలను పీడించే పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఆలంపూర్‌లో సంపత్ కుమార్ అనుచరుల అరాచకాలకు అడ్డుకట్ట వేయలేరా అని మండిపడ్డారు. సంపత్ కుమార్ మీద ప్రతీది ఎవిడెన్స్‌తోనే మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. సంపత్ కుమార్ మాట్లాడితే నిప్పు అంటాడని.. ఇప్పుడు ఎవరు నిప్పు అని ప్రశ్నించారు. సంపత్ నిప్పా.. పప్పా? అని సెటైర్ వేశారు. సంపత్ కుమార్ అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగడతామని తెలిపారు.

# ఘనంగా ముగిసిన కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్- 3 రోజుల్లో 3 లక్షల మంది సందర్శన

**హైదరాబాద్ :** పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు నగరవాసులను ఆహ్లాదపరిచిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ గురువారం ఘనంగా ముగిసింది. 'సెలబ్రేట్ ది స్కై' థీమ్‌తో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవానికి లక్షలాది మంది సందర్శకులు తరలివచ్చారు. దేశ విదేశాల నుంచి వచ్చిన కైట్ ఫ్లయర్స్, వేల రకాల స్వీట్లు, హ్యాండ్‌లూమ్, హ్యాండ్‌క్రాఫ్ట్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో పరేడ్ గ్రౌండ్స్ కళకళలాడింది.మూడు రోజుల్లో 3 లక్షల మంది సందర్శకులు : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ చివరి రోజున (గురువారం) సందర్శకులతో కిటకిటలాడింది. గడిచిన మూడు రోజుల్లో 3 లక్షల మందికి పైగా ఫెస్టివల్‌ను సందర్శించినట్లు అధికారులు అంచనా వేశారు. 19 దేశాల నుంచి వచ్చిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 55 మంది కైట్ ఫ్లయర్స్ తమ ప్రత్యేక ఆకృతుల కైట్లతో ఆకాశాన్ని రంగుల మయం చేశారు. డ్రాగన్, ఈగిల్, షార్క్, క్రొకోడైల్, పూల ఆకృతుల్లోని భారీ కైట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.60 స్టాళ్లలో 1,200 రకాల సంప్రదాయ స్వీట్లు : మరోవైపు 60 స్టాళ్లలో ఏర్పాటు చేసిన 1,200 రకాల



సంప్రదాయ స్వీట్లు రుచుల పండుగగా మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, బెంగాల్, మహారాష్ట్రతో పాటు విదేశీ స్వీట్లు కూడా అందుబాటులో ఉండటంతో ఫుడ్ స్టాళ్ల వద్ద ఎప్పుడూ రద్దీ కనిపించింది. అలాగే 120 హ్యాండ్‌లూమ్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాళ్లలో స్థానిక కళాకారుల ఉత్పత్తులు, వస్త్రాలు, హస్తకళా వస్తువులు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు ఉత్సవానికి మరింత వైభవాన్ని తెచ్చి పెట్టాయి. విజయవంతంగా ముగిసిన హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ : చివరి రోజు భారీ జన సందోహం ఏర్పడటంతో పోలీసులు భద్రతా ఏర్పాట్లు ముమ్మరం చేసి, ట్రాఫిక్‌ను నియంత్రించారు. సంక్రా ంతి అంటే ఒకప్పుడు ఏపీలో బాగా జరుపుతారని అనుకునే వారమని, కానీ ఇప్పుడు హైదరబాద్ సంక్రాంతి సంబురాలకు కేరాఫ్?గా మారిందని ప్రజలు అంటున్నారు. మరీ ముఖ్యంగా పిల్లలు భిన్న పతంగులు ఒకేచోట ఉండటంతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు ఎంతో సంబురంగా జరిగిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ గురువారంతో విజయవంతంగా ముగిసింది. కైట్లు, స్వీట్లు, కళలు, సంస్కృతి అన్నింటి సమ్మేళనంగా సాగిన ఈ వేడుక నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంది.శిల్పారామంలో సంక్రాంతి వేడుకలు : హైదరాబాద్ మదాపూర్ శిల్పారామంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో నగర ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టూ పచ్చని చెట్లు, ఎడ్లబండ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, తుపాకిరాముడి మాటలు భాగ్యనగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామీణ వాతావరణం కళ్లకు కట్టినట్లు ఏర్పాటు చేసిన వారాంతపు సంత, మన పండుగల ప్రత్యేకతలు తెలియజేసే శిల్పాలు చూసి పిల్లలు ముగ్ధులయ్యారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డిపై స్పీకర్ నిర్ణయం అప్రజాస్వామికం


**నిజామాబాద్ :** చట్టసభల రాజ్యాంగ హక్కులను రక్షించాల్సిన అసెంబ్లీ స్పీకర్ భక్షకుడుగా మారడం శోచనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజి రెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. స్పీకర్ జడ్జిమెంట్ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పునివ్వడం రాష్ట్ర చట్టసభల గౌరవాన్ని దిగజార్చిందని అన్నారు. నిజామా బాద్ జిల్లా రాజకీయాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ ఫిరాయింపు చేసినప్పటికీ, అనర్హత వేటు వేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా మారిందని అభిప్రాయ పడ్డారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం స్పష్టంగా ఉన్నా, దాన్ని అమలు చేయడంలో స్పీకర్ నిర్లక్ష్యం, ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని



దెబ్బతీస్తోందన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అవలంబిస్తున్న ఈ అనైతిక రాజకీయ విధానం ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని దుయ్యబట్టారు.బిఆర్ఎస్ బీ ఫామ్ కింద గెలిచి, మంత్రిగా ఉన్నత పదవులు అనుభవించి, కాంగ్రెస్ పార్టీ లోకి ఫిరాయించిన పోచారం తాను బీఆర్ఎస్ కొనసాగుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిజంగా బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు తన చిత్తశుద్ధిని చాటాలని డిమాండ్ చేశార. జీవిత చరమాంకంలో ఉన్న విలువ తీసుకో వద్దని పోచారానికి హితవు పలికారు.బీసీ లకు కాంగ్రెస్ మరోసా రి ద్రోహంమున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయిం చకుండా ముందుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మరోసారి వంచించిందని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం మరో ప్రజావ్యతిరేక నిర్ణయంగా మారిందని ఆరోపించారు. బీసీ వర్గాల హక్కులను కాలరాసేలా తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు.బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో, వారి హ్క్కు తగ్గించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారతాయని, కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానానికి బీసీ లు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు

# సంక్రాంతి రిటర్న్ జర్నీకి పోలీసుల ప్రత్యేక చర్యలు

**నల్లగొండ, జనవరి 16:** సంక్రాంతి రిటర్న్ జర్నీకి నల్లగొండ జిల్లా పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. హైదరాబాద్ వెళ్లే వాహనాల రద్దీని నివారించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ కంట్రోల్‌లో భాగంగా వాహనాలను దారి మళ్లించాలని డిసైడ్ అయ్యారు. 65వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో



చిట్యాల, పెద్దకాపర్తిలో బ్లాక్ స్పాట్స్ వద్ద నిర్మాణ పనులతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉందని.. ఈ కారణంగా ఆయా రూట్లలో వాహనాలను దారి మళ్లించనున్నట్లు పోలీసులు ప్రకటించారు. సొంతూళ్ల నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకునే ప్రయాణికులు సురక్షితంగా, సాఫీగా ప్రయాణించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.కాగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రజలు తమ తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ పెరిగింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా వంటి చోట్ల భారీ రద్దీ నెలకొంది. కేవలం 5 రోజుల్లోనే 3 లక్షలకు పైగా వాహనాలు హైవే మీదుగా ప్రయాణించాయి. అందులో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు సుమారు 2.04 లక్షల వాహనాలు ప్రయాణించాయి. ఒక్క రోజే (శనివారం) 71 వేలకు పైగా వాహనాలు దాటాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరినప్పటికీ.. ఫాస్టాగ్ స్కానింగ్ వేగవంతం చేయడం, అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సాఫీగా సాగింది.

# కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదు

**రాజన్న సిరిసిల్ల, జనవరి16 :** కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క( ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోం దని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు మంత్రి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయా ంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయ లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.నిధులు కేటాయించాం.మేడారం సమ్మక్క – సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావిం చారు మంత్రి. సమ్మక్క – సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించు



కుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేముల వాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం. వేములవాడకు భారీగా భక్తులు తరలివ చ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క – సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల ఉద్యోగులు పౌరులను ప్రభావితం చేయాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 16 :** రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యతను ఉద్యోగులు తీసుకోవాలని సూర్యాపేట డీఎస్పీ వి.ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సూర్యాపేటఅబశ్రీశ్రీ పట్టణంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత, అరైవ్ ఎలైవ్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. రోడ్డు భద్రత పట్ల సామాన్య ప్రజలను, యువతను ప్రభుత్వ ఉద్యోగులు ప్రభావితం చేయాలని కోరారు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు.ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని, హై స్పీడ్ తో వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకమన్నారు. మైనఅబశ్రీశ్రీర్లఅబశ్రీశ్రీకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దఅబశ్రీశ్రీన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమంలా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో ఉద్యోగులు, పౌరులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయఅబశ్రీశ్రీన కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పట్ల నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ లక్ష్మణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ ఎస్ఐలు మహేంద్రనాథ్, శివ తేజ, ఐలయ్య, ఏఎంవిఐ విక్రమ్, ఏ ఎం వి ఐ సంపత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిర్మించిన నీటి ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం

**ఆదిలాబాద్ :** నిధులు, నీళ్లు, నియమకాల లక్ష్యంతో ఏర్పడ్డ బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అనేక నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించి రాష్ట్రాన్ని సస్యశామలం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టును అనతికాలంలోనే నిర్మించి కోటి ఎకరాలకు సాగు నీరందించి రైతన్న మోహంలో చిరునవ్వును నింపింది.ఇందులో భాగంగానే ఆయా జిల్లాలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పనులు చేపట్టి దాదాపు 75శాతం వరకు నాడు కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేసింది. మరికొన్ని చోట్ల 90 శాతం పనులు పూర్తికాగా మరో పదిశాతం ఎన్నికల కారణంగా వాయిదా పడ్డాయి.రెండేళ్ల తరువాత అయినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 0.98 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన చనాక కొరాట బరాజ్ ను , 1.58 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన సదర్‌మాట్ బరాజ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించి




జాతికి అంకితం చేశారు.చనాక బరాజ్ బీఆర్ఎస్ హయాంలోనే 95 శాతం పనులు పూర్తయ్యి, సెప్టెంబర్ 2023లో ట్రయల్ రన్ అయ్యింది. దీనిలో భాగమైన లిఫ్ట్ ఇరిగేషన్ కాంపోనెంట్‌తో కలిపి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని 89 గ్రామాలకు చెందిన సుమారు 51,000 ఎకరాలకు సాగునీరు అందించేం దుకు 2016లో మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకుని ప్రాజెక్ట్‌ను మొదలు పెట్టారు.నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని 18,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించే సదర్‌మాట్ బరాజ్ కేసీఆర్ హయాంలోనే 90శాతం ప్రాజెక్టు పూర్తయ్యాయి. కేసీఆర్ చొరవ కారణంగానే నిర్మించిన ప్రాజెక్టులు నేడు ఉపయోగంలోకి రావడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు హింసా రాజకీయాలు మూల్యం చెల్లించక తప్పదని వైఎస్ జగన్ హెచ్చరిక



**అమరావతి :** ఏపీలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, దళితుడు మందా సాల్మన్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ట్వీట్ చేశారు. రాజకీయ కక్షలతో ఇంకా ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటారని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హింసారాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని, ఇలాంటి ఘటనలకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి దారుణ హత్యచేసి, సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చిందా అంటూ మండిపడాదరు. ఈ ఘటన ముమ్మాటికీ వైయస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీవారి ద్వారా, కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్న చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమేనని ఆరోపించారు.ఎమ్మెల్యే, పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ వైయస్సార్ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని వెల్లడించారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా? అంటూ నిలదీశారు.ముఖ్యమంత్రిగా ఉండి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏది విత్తుతారో అదే రేపు పండుతుందన్నది ఎప్పుడూ మరిచిపోకూడదు. టీడీపీవారి చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి వైయస్సార్‌సీపీ అండగా ఉంటూ ఆదుకుంటుందని అన్నారు.

# సంక్రాంతి సంబరాలు గిరిజన యువకులతో వాలీబాల్ ఆడిన హోంమంత్రి



**అనకాపల్లి, జనవరి 16:** కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోం మంత్రి వంగలపూడి అనితశుక్రవారం పర్యటించారు. ఈ సంద ర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భ ంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియా డారు. 'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పేరుపేరునా పలకరిస్తూ..గ్రామంలోని పరిదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు అనిత. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినం దించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. సంతోషంగా ఉండా లి: హోంమంత్రిగ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. అధికారులకు ఆదేశాలు..2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాక ంండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారామె.

# సంక్రాంతి పండుగ రోజు చోరీ కేవలం ఒక్కరోజులోనే



**విశాఖపట్నం, జనవరి 16:** సంక్రాంతి పండుగ రోజున గాజువాకలో చోరీ జరిగింది. ఈ చోరీని 24 గంటల్లోనే గాజువాక క్రైమ్ పోలీసులు ఛేదించారు. సంక్రాంతి సందర్భంగా వైజాగ్ షాపింగ్ మాల్‌లో ఏ వస్తువైనా రూ.180కే అంటూ భారీ సేల్‌ను ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో ఓ మహిళ షాపింగ్ మాల్ లోపలి కి వెళ్లే సమయంలో తన బ్యాగ్‌ను సెక్యూరిటీ వద్ద ఉంచింది. అయితే. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన బ్యాగ్‌తో పాటు సెక్యూరిటీ వద్ద ఉంచిన మరో బ్యాగ్‌అనూ దొంగలించాడు. ఆ బ్యాగ్‌లో రూ.50 వేల నగదుతో పాటు 11 తులాల బంగారం ఉన్నట్టు గుర్తించిన సదరు వ్యక్తి.. దాన్ని తనతో పాటు తీసుకెళ్లిపోయాడు. తన బ్యాగ్ కనిపించకపోవడంతో వెంటనే ఆ మహిళ గాజువాక క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వైజాగ్ షాపింగ్ మాల్‌లో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఆ ఫుటేజీ ఆధారంగా నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని ట్రాక్ చేశారు. ఒక్కరోజు వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేశారు పోలీసులు. దొంగలించిన బ్యాగ్‌ను శ్మశానవాటికలో దాచినట్లు విచారణలో తెలిపాడు నిందితుడు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బంగా రు ఆభరణాలు, నగదు అలాగే ఉన్నట్లు గుర్తిం చారు.అనంతరం.. బాధితురాలికి తిరిగి బ్యాగ్ ను అప్పగించారు గాజువాక క్రైమ్ పోలీసులు. పండుగ పూట బంగారం, నగదును గుర్తుతె లియని వ్యక్తి దొంగలించడంతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురైంది. చివరకు పోలీ సులు ఎంతో చాకచక్యంగా కేసును ఛేదించి.. బ్యాగ్‌ను తిరిగి అప్పగించడంతో బాధితురాలు హర్షం వ్యక్తం చేసింది. ఈ విధంగా సమర్థ వంతంగా కేసును ఛేదించిన గాజువాక క్రైమ్ పోలీసుల ప్రతిభకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత అభినందనలు తెలిపారు.

# ఏపీలో మరో రూ. ౯౦ వేల కోట్ల పెట్టుబడి



**అమరావతి :** చమురు ఉత్పత్తిలో గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియా అగ్రగామిగా ఉన్న విషయం తెలిసిందే. అదే మాదిరిగా గ్రీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ మేరకు తాజాగా కీలక ప్రకటన చేశారు. హరిత ఇంధన రంగంలో కాకినాడలో త్వరలో 10 బిలియన్ల డాలర్లు (సుమారు రూ. 90.6 వేల కోట్లు) పెట్టుబడులు రాబోతున్నట్లు ప్రకటించారు. ఇక్కడ ఉత్పత్తి కాబోయే గ్రీన్ ఎనర్జీ.. జర్మనీ, సింగపూర్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుందని వెల్లడించారు. దీనిపై శు క్రవారం (జనవరి ) సాయంత్రం 6 గంటలకు కీలక ప్రకటన చేస్తామని మంత్రి పేర్కొన్నారు.కాగా, కాకినాడలో ఇప్పటికే భారతదేశంలోనే మొట్టమొదటి, ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిశ్రమను ఏఎమ్ గ్రీన్ సంస్థ నిర్మిస్తోంది. అందుతున్న సమాచారం ప్రకారం.. ఈ కాంప్లెక్స్‌లో శనివారం (జనవరి 17) ప్రధాన పరికరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరుకానున్నట్లు సమాచారం. కాగా, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రపంచ హరిత ఇంధన వ్యాల్యూ చైన్‌లో ప్రాముఖ్యత దృష్ట్యా.. ఈ ప్రాజెక్ట్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే దీనిపై మంత్రి లోకేశ్ ఏమైనా అప్డేట్ ఇస్తారా లేక.. ఇతర పెట్టుబడులను ప్రకటిస్తారా అనేది ఆసక్తిగా మారింది.భారత్‌లో అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులలో ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్ట్ ఒకటి అని గతంలో ప్రభుత్వం ఓ ప్రకటనలో. అయితే ఈ ప్రాజెక్టు వల్ల నిర్మాణ దశలోనే సుమారు 8,000 ఉద్యోగాల వస్తాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కార్యకలాపాలు ప్రారంభించాక.. పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, స్టోరేజ్, పోర్ట్ సేవలు వంటి అనుబంధ పరిశ్రమల్లో.. పెద్ద ఎత్తున, హై స్కిల్ ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు.ఏఎం గ్రీన్ కంపెనీ.. నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో మొదటి దశలో రూ. 10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఈ కాంప్లెక్స్ సంవత్సరానికి 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దీని మొదటి దశ మార్చి 2027 నాటికి ప్రారంభం అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రాజెక్ట్ చివరి దశ 2030 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. కాగా, గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా.

# ఏపీ, తెలంగాణ జల వివాదాలపై కమిటీ ఈ నెల 30వ తేదీన తొలి భేటీ



**అమరావతి :** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం తేదీ ఖరారైంది. ఈ నెల 30వ తేదీన ఢిల్లీలోని సేవా భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రాజెక్టు అప్రైజల్ ఆర్గనైజేషన్ (పీఏవో), సీడబ్ల్యూసీ సమావేశ నోటీసును జారీ చేసింది. పోలవరం నల్లమలసాగర్ ప్రాజెక్టు సహా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల నిర్వహణకు సంబంధించిన ప్రధాన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు , కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించనున్నారు. అవసరమైతే నిపుణులు, సీనియర్ ఇంజినీర్లను కమిటీకి సహాయకులుగా నియమించడం, ఇతరత్రా అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు పూర్తి సమాచారం, నివేదికలతో హాజరుకావాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి 15 మంది అధికారులతో జనవరి 2వ తేదీన కేంద్రం ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర జల్‌శక్తి శాఖ శుక్రవారం ఉత్తర్వు లు జారీ చేసింది. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలోని కమిటీలో ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున అధికారులు, కేంద్ర సంస్థల నుంచి నలుగురిని నియమించింది. మూడు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించింది. కేంద్ర జల సంఘం చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వం వహించే ఈ కమిటీలో తెలంగాణ నుంచి ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ ఆదిత్యానాథ్‌దాస్‌తోపాటు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, ప్రత్యే క కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అమ్జద్ హుస్సేన్, ఏపీ నుంచి ఆ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ప్రభుత్వ సలహా దారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ న ర్సింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం సీఈలను మెంబర్లుగా నియమించింది.

# వైభవంగా ప్రభల ఉత్సవం లక్షలాదిగా తరలిరానున్న భక్తులు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 16:** జిల్లాలోని అంబాజీపేట మండలం జగ్గన్నతోటలో (శుక్రవారం) ప్రసిద్ధమైన ప్రభల ఉత్సవం అత్యంత వైభవంగా జరుగనుంది. ఈ ఉత్సవం కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమారు 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలిరానున్నాయి.ముఖ్యంగా గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం నుంచి కౌశిక నదిని దాటుకుంటూ గ్రామస్తులు ప్రభలను తీసుకురావడం ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవాలి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా రానున్నాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ప్రభల ఉత్సవానికి ఈ ఏడాది సుమారు 5 లక్షల మంది భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# రాజధాని రైతులతో భేటీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కీలక వ్యాఖ్యలు



**అమరావతి, జనవరి 15:** కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని వారికి స్పష్టం చేశామని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడి.. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని రైతులకు సూచించినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మానిటరింగ్ చేసుకోవాలని వారికి తెలిపానని పేర్కొన్నారు. గురువారం రాజధాని ప్రాంతంలోని మందడం గ్రామంలో ఎమ్మెల్యే సుజనా చౌదరితో రైతులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుజనా చౌదరి దృష్టికి రైతులు.. తమ సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కాకుండా రైతులు తరఫున నలుగురు ప్రతినిధులను ఎంపిక చేసుకో వాలని వారికి వివరించానన్నారు. సమస్యలపై అర్జీల స్టేటస్, ట్రాకింగ్ కోసం అవసరమైతే తన తరఫున సాఫ్ట్‌వేర్ మెకానిజాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చానని పేర్కొన్నారు.

ఇక స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అందరూ సమర్థవంతమైన నాయకులేనని గుర్తు చేశారు. వారితో సమన్వయంతో ముందుకు సాగాలంటూ ఈ సందర్భంగా రైతులకు స్పష్టం చేశారు. అమరావతి రాజధాని చట్టం అవుతుందని.. దానికి సంబంధించిన సాంకేతిక అంశాలు ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిని కేంద్రం కచ్చితంగా చట్టం చేస్తుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో.. తమ సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. కొందరు అధికారుల తీరు వల్ల తమ సమస్యలు జటిలమవుతున్నాయని ఆయన ఎదుట రైతులు తమ ఆవేదన వెళ్లగక్కారు. కొందరు రైతుల సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే.. అందరికీ సమ స్యలు వెళ్తుందంటూ సుజనా చౌదరి దృష్టికి రాజధాని ప్రాంతంలోని మహిళలు తీసుకు వెళ్లారు.

# కలియుగ ప్రత్యక్షదైవం తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ 18 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆలయ మాఢవీధు లు భక్తుల గోవిందా నామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగు తుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 64,064 మంది తలనీలాలు సమర్పించుకోగా 30,663 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ.3.80 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.


# డివైడర్‌ను ఢీకొన్న కారు టీడీపీ నేత మృతి




**ప్రకాశం, జనవరి 16:** జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతిచెందారు. మేదరమెట్ల వద్ద ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నెల్లూరు టీడీపీ నాయకుడు, 42&43 క్లస్టర్ ఇంఛార్జ్ జాకీర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని జాకీర్‌ను చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ జాకీర్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే మంత్రి పొంగూరు నారాయణ ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, వైద్యులు అందించిన చికిత్సను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాకీర్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. జాకీర్ మృతి పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ నేత భౌతికకాయాన్ని మంత్రి నారాయణ సందర్శించి నివాళు లర్పించారు. జాకీర్ మృతిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు. కాగా.. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# ఖుషి ముఖర్జీపై పరువు నష్టం దావా

## సూర్యకుమార్ యాదవ్ పై ఖుషి ఆరోపణలు



చిత్ర విచిత్రమైన దుస్తులతో తరచుగా వార్తల్లో నిలిచే నటి ఖుషి ముఖర్జీ. సోషల్ మీడియాలో ఆమె పాపులర్. డ్రస్‌లు మాత్రమే కాదు, కొన్ని కామెంట్స్ చేయడం వల్ల కూడా తరచూ ఆమె హెడ్ లైన్స్‌లో నిలుస్తుంది. కొన్ని రోజుల క్రితం భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు ఆ వ్యాఖ్యల కారణంగా చట్టపరమైన చిక్కుల్లో పడింది. ఇప్పుడీ నటిపై పరువు నష్టం దావా దాఖలైంది. ఖుషి ముఖర్జీ ఒక మీడియా ఇంటరాక్షన్‌లో మాట్లాడుతూ... భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనకు సోషల్ మీడియాలో మెసేజ్ చేస్తాడని చెప్పింది. ఖుషి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె తీరు చర్చనీయాంశమైంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం... సూర్యకుమార్ యాదవ్ అభిమాని ఫైజాన్ అన్సారీ నటి ఖుషి ముఖర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాడు. అందులో ఆమెపై రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ ఫిర్యాదును గాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. ఖుషి ముఖర్జీ ఇదంతా కేవలం పేరు కోసం చేస్తోందని ఫైజాన్ అంటున్నారు. ఖుషి చేసిన కామెంట్స్ చాలా బాధాకరమైనవని, అవి సూర్య కుమార్ యాదవ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తాయని, ఆమె కామెంట్స్ ఎటువంటి ఆధారాలు లేకుండా, ఎటువంటి చాట్‌లు చూపించకుండా చేశారని ఫైజాన్ చెప్పారు. కేవలం క్రికెటర్ ప్రతిష్టకు నష్టం కలిగించే నిరాధారమైన ఆరోపణ అని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఖుషి ముఖర్జీ "నేను ఏ క్రికెటర్‌తోనూ డేట్ చేయాలనుకోవడం లేదు. చాలా మంది క్రికెటర్లు నా వెనుక పడ్డారు. సూర్య కుమార్ యాదవ్ మొదట నాకు చాలా మెసేజ్‌లు పెట్టేవాడు. కానీ, ఇప్పుడు మేము పెద్దగా మాట్లాడుకోవడం లేదు. నేను ఎలాంటి సంబంధం కోరుకోవడం లేదు. నా పేరుతో ముడిపడి ఏవైనా లీక్‌లు రావడం నాకు ఇష్టం లేదు" అని చెప్పారు. ఆ తర్వాత ఆమెను చాలా మంది ట్రోల్ చేశారు కూడా.

# అఫ్రిది రికార్డును బద్దలు కొట్టనున్న రోహిత్

భారత్, న్యూజిలాండ్ మధ్య కీలకమైన మూడవ వన్డే ఇండోర్‌లో జరగనుంది. భారత మాజీ కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మ మూడో వన్డేలో చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. వడోదరలో భారత్ మొదటి వన్డేలో గెలిస్తే, రాజ్‌కోట్‌లో జరిగిన రెండవ వన్డేలో న్యూజిలాండ్ విజయం సాధించాయి. దాంతో సిరీస్ 1-1తో సమం అయింది. హెూల్కర్ స్టేడియంలో జనవరి 18న జరిగే మూడవ వన్డే సిరీస్‌కు నిర్ణయాత్మక మ్యాచ్‌గా ఉంది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ బ్యాట్ నుంచి ఈ సిరీస్‌లో పరుగులు రాలేదు. ఇప్పటివరకు జరిగిన రెండు వన్డేల్లోనూ రోహిత్ త్వరగా ఔటయ్యాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులు చేయగా, రెండో వన్డేలో 24 పరుగులకు ఔటయ్యాడు. ఇండోర్‌లో జరగనున్న మూడో వన్డేలో రోహిత్ బ్యాట్ నుంచి పరుగులు వస్తాయిని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ లలో రోహిత్ రాణించాడు. కానీ కివీస్ తో జరుగున్న వన్డే సిరీస్‌లో మాత్రం రోహిత్ శర్మ తడబాటుకు లోనవుతున్నాడు. త్వరగా వికెట్ సమర్పించుకోవడం భారత జట్టు ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపింది. మూడో వన్డే జరగనున్న ఇండోర్ హెూల్కర్ స్టేడయంలో 2 సంవత్సరాల క్రితం రోహిత్ అదే జట్టు న్యూజిలాండ్‌పై 101 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన విషయంలో పాకిస్తాన్ బ్యాటర్ షాహిద్ అఫ్రిది రికార్డును రోహిత్ బద్దలు కొట్టే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు అఫ్రిది పేరిట ఉంది. విధ్వంసకర బ్యాటర్ అఫ్రిది కివీస్ మీద 50 సిక్సర్లు కొట్టాడు. రోహిత్ శర్మ ఇప్పటివరకు న్యూజిలాండ్‌పై వన్డేల్లో 49 సిక్సర్లు కొట్టాడు. ఇండోర్‌లో మరో 2 సిక్సర్లు కొట్టడం ద్వారా రోహిత్ పాక్ బ్యాటర్ షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొడతాడు. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఓవరాల్‌గా అంతర్జాతీయ కెరీర్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రోహిత్ ఉన్నాడు. కొన్ని నెలల కిందటే అఫ్రిది రికార్డును బద్దలుకొట్టాడు. ఇండోర్‌లో రోహిత్ శర్మ 5 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 5 వన్డేలలో 205 పరుగులు చేశాడు. ఇక్కడ రోహిత్ ఒక సెంచరీ కూడా సాధించాడు. ఈ మైదానంలో వన్డే క్రికెట్‌లో 10 సిక్సర్లు, 18 ఫోర్లు కొట్టాడు రోహిత్. ఈ మైదానంలో అత్యధిక వన్డే పరుగులు చేసిన వారిలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు. గిల్ ఇక్కడ 2 వన్డేల్లో 212 పరుగులు చేశాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు సాధించాడు. భారత కెప్టెన్ గిల్‌కు ఇది కలిసొచ్చిన స్టేడియం కావడం జట్టుకు కలిసిరానుంది. భారత్ జం న్యూజిలాండ్ మూడో వన్డే జనవరి 18 ( ఆదివారం) నాడు ఇండోర్‌లోని హెూల్కర్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు టాస్ వేయనున్నారు. ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. లైవ్ స్ట్రీమింగ్ జీ (జియో హాట్‌స్టార్ యాప్), వెబ్‌సైట్‌లోనూ లైవ్ వీక్షించవచ్చు.




# 6,6,6,6,6,6,6,6,6.. 14 బౌండరీలతో తుఫాన్ సెంచరీ

## • స్టీవ్ స్మిత్ తన విధ్వంసకర బ్యాటింగ్

బిగ్ బాష్ లీగ్ 37వ మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్, సిడ్నీ థండర్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్ నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 58 బంతుల్లోనే 110 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో థండర్ జట్టు 189 పరుగుల భారీ లక్ష్యాన్ని సిక్సర్స్ ముందు ఉంచింది. 42 బంతుల్లోనే సెంచరీ.. 190 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిడ్నీ సిక్సర్స్‌కు స్టీవ్ స్మిత్ కనీవినీ ఎరుగని ఆరంభాన్ని ఇచ్చాడు. మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడిన స్మిత్, కేవలం 42 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో స్మిత్ మొత్తం 5 ఫోర్లు, 9 భారీ సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 238.09 గా నమోదు కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏంటంటే.. స్మిత్ ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో ఏకంగా 32 పరుగులు పిండుకున్నాడు. ఆ ఓవర్‌లో వరుసగా 4 సిక్సర్లు బాదిన స్మిత్, ఆ తర్వాత ఫోర్ కొట్టాడు. నో బాల్, వైడ్ రూపంలో వచ్చిన పరుగులతో కలిపి ఆ ఓవర్ దీదీూ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఓవర్లలో ఒకటిగా నిలిచింది. మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆడుతున్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం నిలకడగా ఆడినప్పటికీ, వేగంగా పరుగులు రాబట్టలేకపోయాడు. 39 బంతుల్లో 47 పరుగులు చేసిన బాబర్, నాథన్ మెక్‌ఆండ్రూ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. స్మిత్ సునామీ ముందు బాబర్ ఇన్నింగ్స్ వెలవెలబోయింది. స్మిత్ విధ్వంసంతో సిడ్నీ సిక్సర్స్ జట్టు మరో 16 బంతులు మిగిలి ఉండగానే 190 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సిక్సర్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. వార్నర్ సెంచరీ వృథా అయినప్పటికీ, స్మిత్ వీరబాదుడు ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.





# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ!




అండర్ 19 వన్డే ప్రపంచకప్ 2026లో టీమిండియా శుభారంభం చేసింది. అమెరికాతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. అయితే ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. భారత్ తరఫున అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు. 14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల 88 రోజుల వయసులో అండర్ 19 ప్రపంచకప్ ఆడాడు. 2020లో జరిగిన టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. తాజాగా ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు. అండర్ 19 ప్రపంచకప్‌లో వైభవ్ సూర్యవంశీ శుభారంభం అందుకోలేకపోయాడు. అమెరికాతో తొలి మ్యాచ్‌లో 4 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. సూర్య విఫలమైనా ఈ మ్యాచ్‌లో భారత్ గెలుపొందింది. అభిగ్యాన్ కుండు(41 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42 నాటౌట్) భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెరికా అండర్ 19 టీమ్ 35.2 ఓవర్లలో 107 పరుగులకు ఆలౌటైంది. నితిష్ సుదిని(52 బంతుల్లో 4 ఫోర్లతో 36) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెనిల్ పటేల్(5/16) ఐదు వికెట్లు తీయగా.. దిపేశ్ దేవంద్రన్, అంబ్రిష్, ఖిలాన్ పటేల్, వైభవ్ సూర్యవంశీ తలో వికెట్ తీసారు.


# రూ.9 కోట్ల కాంట్రాక్ట్ రద్దు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) 2026 ప్రారంభానికి ముందే వివాదాలు మొదలయ్యాయి. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్, బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ మధ్య జరిగిన వివాదం ఇప్పుడు క్రీడల ప్రపంచంలో పెను సంచలనంగా మారింది. ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఆకస్మికంగా విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే, ఈ విషయంలో కేకేఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, ముస్తాఫిజుర్ శాంతియుతంగా ఉండటమే మేలని భావించారు. ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ రూ. 9.20 కోట్లకు భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే భారత్-బంగ్లాదేశ్ దేశాల మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడుల వార్తల నేపథ్యంలో బీసీసీఐ జోక్యం చేసుకుంది. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని కేకేఆర్‌కు సూచించింది. బంగ్లాదేశ్ క్రికెట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ మిథున్ వెల్లడించిన ప్రకారం.. ముస్తాఫిజుర్‌కు కేకేఆర్‌పై చట్టపరమైన లేదా పరిపాలనాపరమైన చర్యలు తీసుకునే పూర్తి అవకాశం కల్పించారు. వరల్డ్ క్రికెటర్స్ అసోసియేషన్ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుని, ముస్తాఫిజుర్‌కు అన్యాయం జరిగిందని భావించింది. అధికారికంగా నిరసన తెలపడానికి లేదా లీగల్ నోటీసులు ఇవ్వడానికి తాము సిద్ధమని హామీ ఇచ్చింది. కానీ ముస్తాఫిజుర్ ఈ వివాదాన్ని మరింత పెంచకూడదని నిర్ణయించుకున్నారు. తనపై వచ్చిన ఒత్తిడిని లేదా రెచ్చగొట్టే ప్రయత్నాలను పట్టించుకోకుండా, ఈ వివాదం నుంచి దూరంగా ఉండటమే శ్రేయస్కరమని ఆయన భావించారు. భారత్‌లో బంగ్లాదేశ్ పట్ల ఉన్న ఆగ్రహం కారణంగా ముస్తాఫిజుర్‌ను జట్టులోకి తీసుకోవడంపై కేకేఆర్ విమర్శలు ఎదుర్కొంది. ఈ పరిణామాల తర్వాత బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిలిపివేసింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరో అడుగు ముందుకేసి, భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భద్రతా కారణాల దృష్ట్యా శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది. ఇంతటి గందరగోళం మధ్య కూడా ముస్తాఫిజుర్ రెహమాన్ హుందాగా వ్యవహరించారు. క్రీడల్లో రాజకీయాలు చొప్పించడం దురదృష్టకరమని కొందరు భావిస్తుంటే, జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని బీసీసీఐ వాదిస్తోంది. ప్రస్తుతం ముస్తాఫిజుర్ శాంతియుత వైఖరితో ఈ వివాదం ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది



## పూరి-సేతుపతి మూవీ


# టైటిల్ స్లమ్ డాగ్




విజయ్ సేతుపతి -పూరి జగన్నాథ్ కాంబోలో రానున్న సినిమా టైటిల్ ఖరారయ్యింది. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు. ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు. గతేడాది జులై మొదటివారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి ఐదు నెలల్లోనే కంప్లీట్ చేసేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథానాయికగా నటించారు. టబు (ఛజీశిబీ), విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్న కథాంశంతో ఈ చిత్రం ముస్తాబైంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.

# కలసి వచ్చిన సంక్రాంతి సెంటిమెంట్

## అనిల్ రావిపూడి, శర్వానంద్‌లకు పండగే పండగ




సంక్రాంతికి హిట్ కొట్టడం వేరు....అలాంటిది ఆ పండగకు వచ్చిన ప్రతిసారి విజయం అందుకున్నారు హీరో శర్వానంద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి. పొంగల్ రిలీజ్.. అనిల్‌కు సెంటిమెంట్‌గా మారింది. వీలుంటే ప్రతి ఏడాదీ పండగకు వస్తాననంటుంటారు. సంక్రాంతికి వచ్చిన సినిమాలే కాదు అనిల్ తెరకెక్కించిన ఇతర సినిమాలన్నీ హిట్ అయిన సంగతి తెలిసిందే.సంక్రాంతికి తమ సినిమాలను రిలీజ్ చేయాలని ఎంతోమంది మేకర్స్ ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కానీ, అది కొన్నిసార్లు వర్కౌట్ కాదు. దీంతో, కొన్ని సినిమాలు అకస్మాత్తుగా విడుదలవుతుంటాయి. సాధారణ రోజుల్లో పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే.. చిన్న చిత్రాల మేకర్స్ వాటిని విడుదల చేసేందుకు సాహసించరు. పెద్ద పండగకు తప్పని సరిగా ప్రేక్షకులు ఆశీర్వదిస్తారన్న నమ్మకంతో రిలీజ్ చేస్తుంటారు. అలా ఈ ఏడాది విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి సినిమా, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో పాటు శర్వా మూవీ, నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సందడి చేస్తున్నాయి.సంక్రాంతి సందర్భంగా 'ఎక్స్‌ప్రెస్ రాజా'తో 2016లో శర్వా తొలి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ప్రేమించిన అమ్మాయి పెంచుకున్న కుక్క కనిపించకపోవడంతో.. దాన్ని వెతికి పట్టుకునే క్రమంలో హీరోకి ఎలాంటి సంఘటనలు ఎదురయ్యాయి? అన్న పాయింట్‌తో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ ఇది. మరుసటి ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి'తో అంతకుమించిన సక్సెస్ చూశారు శర్వానంద్. కుటుంబ విలువలు గుర్తుచేసేలా సతీశ్ వేగేశ్న తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ ఏడాది 'నారీ నారీ నడుమ మురారి' గా నవ్వులు పంచారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయే యువకుడి కథాంశంతో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్లలో నవ్వులు పూయిస్తోంది. ఈ మూడు సినిమాలు జనవరి 14న విడుదల కావడం విశేషం. ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా సినిమాలు చేస్తూ వరుస విజయాలు అందుకుంటున్న దర్శకుడు అనిల్ రావిపూడి. వెంకటేశ్, వరుణ్‌తేజ్ కాంబినేషన్‌లో ఆయన తెరకెక్కించిన 'ఎఫ్ 2' 2019 జనవరి 12న రిలీజైంది. ఈ మూవీ రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. 2020 జనవరి 11న విడుదలైన మహేశ్‌బాబు 'సరిలేరు నీకెవ్వరు' దాదాపు రూ.200 కోట్లు రాబట్టింది. 2025 జనవరి 14న విడుదలైన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఏకంగా రూ.300 కోట్లు వసూలు చేసి, ఈ హీరో- దర్శకుడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నెల 12న విడుదలైన చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్‌గారు' సైతం జోరు ప్రదర్శిస్తోంది. మూడు రోజుల్లోనే రూ.152 కోట్లు కలెక్ట్ చేసింది.


---------------




# ప్రభాస్ 'స్పిరిట్' రిలీజ్ డేట్ వచ్చేసింది!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'స్పిరిట్ట విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానుల ఎదురుచూపులకు తెరపడింది.ఈ సినిమాను టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ పతాకాలపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హీరో ప్రభాస్, చిత్ర నిర్మాణ సంస్థలు, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఈ రిలీజ్ డేట్‌ను పంచుకున్నారు. 'స్పిరిట్ట ఒక హైఓల్టేజ్ కాప్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ ఒక శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. 'యానిమల్ట బ్యూటీ తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతో పాటు మొత్తం తొమ్మిది భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్ట వంటి బ్లాక్‌బస్టర్‌ల తర్వాత సందీప్ వంగా దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో 'స్పిరిట్టపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలో అనిల్ కపూర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్టాం÷-రగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్.


## దేవి శ్రీ ప్రసాద్ హీరోగా 'ఎల్లమ్మ'...



ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) హీరోగా అరంగేట్రం చేయబోతున్నారు. 'బలగం' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకుడు వేణు యెల్దండి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఎల్లమ్మ' సినిమాలో ఆయన కథానాయకుడిగా నటిస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం ఈ చిత్ర కాన్సెప్ట్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఈ గ్లింప్స్‌లో 'పర్షి' అనే పాత్రలో దేవిశ్రీ ప్రసాద్‌ను పరిచయం చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో, ఒంటిపై చొక్కా లేకుండా డప్పు వాయిస్తూ డీఎస్పీ సరికొత్త అవతారంలో కనిపించారు. గాలికి తిరుగుతున్న వేపాకు, తుపాను, మేక... ఆధ్యాత్మిక, జానపద అంశాలతో కూడిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం జానపద నేపథ్యంతో కూడిన ఒక మ్యూజికల్ సోషల్ డ్రామాగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు డీఎస్పీనే సంగీతం అందిస్తుండగా, టీ-సిరీస్ సంస్థ మ్యూజిక్ హక్కులను సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా చిత్రంగా 'ఎల్లమ్మ'ను విడుదల చేయనున్నారు.గతంలో ఈ ప్రాజెక్టులో వేరే హీరోల పేర్లు వినిపించినప్పటికీ, చివరికి డీఎస్పీనే ఖరారయ్యారు. త్వరలోనే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటించనున్నట్లు నిర్మాతలు తెలిపారు. ఈ ఏడాదిలోనే సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# అందాల ఆషిక..

## ఇప్పుడు ఆమెనే యూత్ డ్రీమ్ గర్ల్!



టాలీవుడ్ యూత్ ఫోకస్ పడిన బ్యూటీల్లో ఇప్పుడు అందాల ఆషిక రంగనాథ్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే కన్నడ సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, క్రమంగా తెలుగు సినీ ఇండస్ట్రీలో కూడా తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తోంది. వివిధ కన్నడ చిత్రాలతో మెప్పించిన బ్యూటీ.. నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. డెబ్యూతో అందరినీ ఆకట్టుకుందని చెప్పాలి. ఆ తర్వాత కింగ్ నాగార్జున లీడ్ రోల్ పోషించిన నా సామి రంగ సినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఆషిక.. ఈ సంక్రాంతికి విడుదలైన భర్త మహాశయులకు విజ్ఞప్తితో ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తోంది. మూవీలో ప్రత్యేకమైన పాత్రలో, వివాహితుడైన హీరోకి గర్ల్‌ఫ్రెండ్ గా ఆషిక కనిపించారు. స్టోరీ పరంగా సున్నితమైన పాత్ర అయినప్పటికీ, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా మొత్తంలో ఆమె పాత్రకు ఉన్న ఇంపార్టెన్స్, గ్లామర్ తో పాటు క్యారెక్టర్ ఫ్రెష్ నెస్ ను కూడా చూపించడంతో.. మూవీ రిలీజ్ అయ్యాక ఆమె కోసం జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఈ ఏడాది సంక్రాంతి సీజన్ లో ఒకేసారి పలు చిత్రాలు పోటీగా ప్రేక్షకుల ముందుకు వచ్చినా.. ఆషిక నటనపై ప్రత్యేకంగా మాట్లాడుకోవడం విశేషం. సోషల్ మీడియాలో ఆమె కోసమే డిస్కషన్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం నెట్టింట ఆషిక ఫోటో షూట్లు, సినిమా క్లిప్పులు వైరల్ కావడం, ఫ్యాన్ పేజీలు పెరగడం చూస్తే, టాలీవుడ్ యూత్ డ్రీమ్ గర్ల్ ఆమెనే అని అనిపిస్తోంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ కథలో పెద్ద ఎమోషనల్ సీన్లు లేకపోయినా, తన పాత్ర పరిధిలో అమ్మడు ఆకట్టుకునేలా కనిపించిందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. చాలా బాగా నటించారని అంతా కొనియాడుతున్నారు.పోతే ఆ సినిమా చూసి పడుకునేవాడిని అదే సమయంలో యాక్టింగ్ పరంగా ఇంకాస్త డెవలప్ అయితే ఇంకా సూపర్ అని అంటున్నారు. డైలాగ్ డెలివరీ, ఎమోషన్స్ ఎక్స్ప్రెస్ చేయడంలో ఇంకా మెళకువలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడు ఇండస్ట్రీలో గ్లామర్ హీరోయిన్ గానే కాకుండా స్ట్రాంగ్ యాక్ట్రెస్ గా సత్తా చాటవచ్చని, భారీ అవకాశాలు వస్తాయని చెబుతున్నారు. తద్వారా స్టార్ హీరోయిన్ గా మారగలరని అంటున్నారు. ఇక ఆషిక రంగనాథ్ అప్ కమింగ్ చిత్రాలపై కూడా అందరి దృష్టి పడింది. మరికొద్ది రోజుల్లో ఆమె విశ్వంభర సినిమాతో థియేటర్స్ లోకి రానున్నారు. మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో నటించిన ఆ మూవీ.. సమ్మర్ లో విడుదల కానుంది.